విశాలాంధ్ర

బుధవారం 27 ఆగస్టు 2025 8 పేజీలు



సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట

- మూడు లక్షల గృహాల నిర్మాణానికి శ్రీకారం
- సంస్థాగత ఎన్నికల్లో సీనియర్ నాయకులు న్యాయం
- మంత్రి కొలుసు పార్థసారథి

విశాలాంధ్ర - రాజానగరం,సీతానగరం : రాష్ట్రం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ఒకపక్క సంక్షేమం, మరోపక్క రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా ఎన్డిఏ కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని గృహనిర్మాణ శాఖ, సమాచార పౌరసం బంధాల, మంత్రి,జిల్లా పరిశీలకులు కొలుసు పార్థసారథి అన్నారు. రుడా ఛైర్మన్, నియోజకవర్గ టీడీపీ అధ్య క్షులు బొడ్డు వెంకట రమణ చౌదరి ఆధ్వర్యంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద్ అధ్యక్షతన నియోజక వర్గంలోని బురుగుపూడి టీడీపీ కార్యాల యంలో మంగళవారం జరిగిన తూర్పుగోదావరి జిల్లా టీడీపీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి పార్థ సారథి తొలుత ఎమ్మెల్యేలు పత్తిపాటి పుల్లారావు,ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు),గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి, మద్దిపాటి వెంకటరాజు, ముప్పిడి వెంకటేశ్వరావు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిలతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులు అర్పిం చారు. దీనిలో భాగంగా రుడా ఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మంత్రితో పాటు ఎమ్మెల్యే లను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.ఈ సంద ర్భంగా మంత్రి పార్థ సారథి మాట్లా డుతూ త్వరలో జరగనున్న సంస్థగత ఎన్నికల్లో సీనియర్ నాయకులు న్యాయం జరిగే విధంగా చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తాన్నారు.

తమకు అందించిన వినతులు క్యాబినెట్లో అందిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రానున్న సెప్టెంబర్ 15 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల గృహాలు నిర్మా ణాలకు శ్రీకారం చుట్టామని, వాటిని త్వరలో సీఎం చంద్రబాబుతో ప్రారంభిస్తామన్నారు.ప్రభుత్వం చేప ట్టిన సంక్షేమ పథకాలు వివరించారు. అలాగే రాష్ట్ర,జిల్లా స్థాయి కమిటీలతో సమీక్ష నిర్వహిం చారు. పలువురు ఎమ్మెల్యే లు సంక్షేమ పథకాలు పై ప్రసంగించారు. రుడాఛైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ టీడీపీకి కార్యకర్తలే బలం అన్నారు. పార్టీ ▶మిగతా 2లో..

నకిలీ డాక్యుమెంట్లతో బ్యాంకును
బురిడీ కొట్టించిన ఘనులు

◆ రూ.2.50 కోట్లు స్వాహా ◆ బ్యాంక్ మేనేజర్ సహా ఇరువురు నిందితులు అరెస్టు : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : నకిలీ డాక్యుమెంట్లతో ఒక చిన్న తరహా బ్యాంకును బురిడీ కొట్టించారు కొంతమంది ప్రబుద్ధులు. బ్యాంకులో ఉన్న లొసుగులను ఆసరాగా చేసుకున్న సదర్ బ్యాంక్ మేనేజర్ మరో ఇరువురు బ్రోకర్ల సాయంతో ప్రజల రుణ అవసరాలను ఆసరాగా చేసుకుని నకిలీ ధ్రువపత్రాలు సమర్పించి రూ.2.50 కోట్లు స్వాహా చేశారు. దీంతో అసలు విషయం వెలుగు చూడడంతో ఏయూ బ్యాంక్ జోనల్ సేల్స్ మేనేజర్ తుమ్మ శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు డీఎస్పీ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు టూటౌన్ సీఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి ముగ్గురు నింది తులను అరెస్టు చేశారు. ఈ మేరకు ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ కేసు వివరాలు వెల్లడించారు. ఏలూరు నగరంలోని గొల్లగూడెం ప్రాంతానికి చెందిన వరపుల ఫణీంద్ర కుమార్ ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో క్రెడిట్ ఆఫీసర్ గా పనిచేస్తున్నాడు. ఇతనికి ఏలూరు రూరల్ మండలం మాదేపల్లి గ్రామానికి చెంది ప్రస్తుతం తంగెళ్ళమూడి ప్రాంతంలోని బీడీ కాలనీ పొగాకు గోడౌన్స్ వద్ద నివాసం ఉంటున్న ప్రసాదం జయకృష్ణ, దెందులూరు మండలం మేదినరావుపాలెం గ్రామానికి చెందిన మూసి సీతారామయ్య అనే ఇరువురు బ్రోకర్లు పరిచయమయ్యారు. క్రెడిట్ ఆఫీసర్ ఫణీంద్ర కుమార్ సహకారంతో జయ కృష్ణ, సీతారామయ్యలు రుణ అవసరం ఉన్న ప్రజలను గుర్తించి వారి డబ్బు ఆశ చూపించి ఆధార్ మరియు పాన్ కార్డులను వినియోగించి వారికి సంబంధించిన నకిలీ ఇంటి ధ్రువీకరణ పత్రాలు, ఇంటి పన్ను, కరెంట్ బిల్లు, ఇతరత్రా పత్రాలు నకిలీవి సిద్ధం చేసి రిజిస్ట్రేషన్ చేయించేవారు. అనంతరం వారిని తాళం వేసి ఉన్న ఇళ్ల వద్దకు తీసుకువెళ్లి ఫోటోలు తీసేవారు. ఇలా సృష్టించిన నకిలీ ధ్రువీకరణ పత్రాలు రుణ అవసరం కలిగిన ప్రజలను బ్యాంకుకు తీసుకువెళ్లి ఫణీంద్ర కుమార్ సహకారంతో రుణాలు మంజూరు చేసి స్వాహా చేసేవారు. రుణం మంజూరు చేసిన వారికి మాత్రం నామ మాత్రంగా వచ్చిన దాంట్లో కొంత సొమ్ము అందజేసి చేతులు దులుపు కునేవారు. అలాగే వాటిని తిరిగి చెల్లించాల్సిన అవసరం ▶మిగతా 2లో..

'ఈజ్ ఆఫ్ డూయింగ్'
ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర - కాకినాడ : ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా అన్నీ శాఖలు తమ నుండి సేవలు పొందిన లబ్దిదా రులను సంప్రదించి సర్వే జరుగు సమయములో సంతృప్తికరమైన అభిప్రాయాలు తెలియజేయ డంలో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. కాకినాడ స్మార్ట్ సిటీ మీటింగ్ హాల్‌లో జరిగిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా జరిగిన వర్క్‌షాప్‌నకు జిల్లా కలెక్టర్ షణ్మో హన్, ట్రైనీ కలెక్టర్ మానీషాతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఔత్సాహిక పారిశ్రా మికవేత్తలను ప్రోత్సహించేలా జిల్లాలో ఏక గవాక్ష విధానంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త పరిశ్రమల ఏర్పాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన, పరిష్కరిం చడంలో జిల్లా అధి కారి యంత్రాంగం ముందు ఉంటుందన్న ఆయన ▶మిగతా 2లో..

ఉప్పాడలో అలల జోరు
ధ్వంసమైన బీచ్‌రోడ్డు

- వార్త 6లో

కలెక్టరేట్‌ను తరలించొద్దు - 3లో

ఇక లెక్కా పత్రం.. లేకుంటే అంతే సంగతులు



- పంచాయతీ కార్యదర్శుల చేతివాటానికి చెక్
- సెప్టెంబర్ 1నుంచి అమల్లోకి స్వర్ణ పంచాయతీ పోర్టల్

విశాలాంధ్ర - కొవ్వూరు : గ్రామ పంచాయతీలలో నిధుల దుర్వినియోగం అధికమైంది. ఈ నేపద్యంలో అనేక పంచాయతీలలో ఆదాయ, వ్యయం లెక్కల గోల్మాల్ మితి మీరింది. గత ప్రభుత్వం కొట్లాది రూపా యల అవినీతి బాగోతం ఒక్కొక్కటిగా బయటకు వస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు గోదావరిలో నిధుల దుర్వినియోగం అనేక పంచాయతీలలో నెలకొందని పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయి . పంచాయతీలలో బ్లీచింగ్ కొనేందుకు కూడా డబ్బులు లేవని ఆర్థిక సంఘం నిధులు విడుదల రాలేదని పాలకవర్గాలు ఆందోళన చేస్తుంటే మరోపక్క పంచాయతీలలో నిధులు స్వాహా జరిగిపోతూనే ఉంది. కొందరు సొంత అవసరాలకు పంచాయతీ నిధులు వాడుకోంటునట్టు తెలుస్తోంది . గ్రామాల అభివృద్ధికి వినియోగించాల్సిన నిధులు స్వాహా అవడంతో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

చేతివాటానికి చెక్..

గ్రామ పంచాయతీల్లో నిధుల దుర్వినియోగానికి ప్రభుత్వం చెక్ పెట్టనుంది. నిధులు ▶మిగతా 2లో..

అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలి

కలెక్టర్ వెట్రిసెల్వి

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : జిల్లాలో హెచ్ఐవి వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు సంబంధింత శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 8680 మందికి హెచ్ఐవి వ్యాధిగ్రస్తులుగా గుర్తించారని, వారికి ఆ వ్యాధి ఎవరి నుండి సోకిందో మూల కారణాలను తెలుసుకుని, వారికి కూడా ఏఆర్టి చికిత్స అందించిన ప్పుడే వ్యాధి వ్యాప్తిని అరికట్ట గలమన్నారు. హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు చికిత్సను మధ్యలో చికిత్స మానివేయ కుండా తప్పనిసరిగా చికిత్స కొనసాగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవ్యాధి వ్యాప్తికి గల కారణాలపై ప్రజ లలో విస్తృతంగా అవగాహన కలిగించాలని, ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల్లో హెచ్ఐవి వ్యాధి వ్యాప్తికి గల కారణాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. అవగాహన ద్వారానే హెచ్ఐవి వ్యాప్తిని అరికట్ట గలమని, యువతలో అవగాహన పెంచడానికి, ఆరోగ్యక రమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి పాఠశాల, కళాశా లల స్థాయిలో రెడ్ రిబ్బన్ క్లబ్స్ ఏర్పాటు చేసి సురక్షిత రక్తదానం ప్రోత్సహించడం, హెచ్ఐవి వ్యాధిపై యువతలో ఇన్ఫెక్షన్ల నివారణపై అవగాహన పెంచాలన్నారు. హెచ్ఐవి పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని, హెచ్ఐవి ▶మిగతా 2లో..

పెద్దపేట (1వపేజీ తరువాయి)

అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన కార్యకర్తలు నామినేటెడ్ పోస్టుల్లో నష్టపోయారని,వారికి పార్టీ పరంగా గౌరవప్రదమైన పదవులు ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో అనపర్తి,కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జిలు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,కొత్తపల్లి ఆశిష్ లాల్, స్కిల్ డెవలప్మెంట్ బూరుగుపల్లి శేషారావు, టీడీపీ మండల అధ్యక్షులు గంగిశెట్టి చంటిబాబు,తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కందుల బాబు రాయుడు, సీనియర్ నాయకులు వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు),నూనె వెంకన్న, బచ్చు ప్రసాద్, కొల్లం రత్నం, ఖండ వల్లి లక్ష్మి, దాసరి శ్రీనివాస్, చిట్టూరి రంగా రావు, గెడ్డం తిమ్మారావు, కాండ్రు శేఖర్, కంటే కేశవరావు, టి.నాగేశ్వరరావు, వీరబాబు, దూది కాంతారావు, రాజానగరం, సీతానగరం, కోరు కొండ మండలాలతో పాటు జిల్లా వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

(1వపేజీ తరువాయి)

సోకినవారుగా గుర్తించిన వారికి ఏఆర్టి చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖా ధికారి డా. పిజె.అమృతం, ఐసిడిఎస్ పీడీ శారద, జిల్లా పరిశ్ర మల శాఖాధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కార్మిక శాఖ డిప్యూ టీ కమీషనర్ శ్రీనివాసరావు, బాల సంక్షేమాధికారి సూర్య చక్ర వేణి, పర్యాటకాభివృద్ధి అధికారి పట్టాభిరామయ్య, జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతే సంగతులు

(1వపేజీ తరువాయి)

లెక్కలేని వ్యయానికి కోత పెట్టే విధంగా చర్యలు తీసుకుంది ప్రతి ఒక్క రూపాయికి ఖర్చుకు కార్యదర్శులు ఇక పట్టాలెక్కలు చూపాల్సిందే లెక్కపొత్తాలేని ఖర్చు, జమల ఖాతా సరేలేకున్నా ఏమాత్రం కుదరదు. అదెలా గంటే 2025 సెప్టెంబర్ ఒకటి నుంచి స్వర్ణ పంచాయితీ పోర్టల్ల్ ద్వారా కార్యదర్శులు నిధులు వ్యయం చేయాలి. చివరకు గుండుసూదికొన్నా, పొరుగు సేవల సిబ్బందికి జీతాలు చెల్లించిన సమగ్ర వివరాలతో స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో బిల్లులు అప్లోడ్ చేయాల్సిందే ఆ తర్వాతే ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (సి ఎఫ్ ఎం ఎస్) ఆమో దానికి వెళ్తాయి. ఇప్పటివరకు నేరుగా సీ. ఎఫ్. ఎమ్మెస్ పోర్టల్‌లో బిల్లులు అప్లోడ్ చేయడం ద్వారా పంచాయతీలో ఏం జరుగు తుందో ఉన్న స్థాయి అధికారులు తెలుసుకోలేకపోతున్నారు. ముఖ్యంగా అందరూ కుమ్మక్కి అయితే అక్రమాలు గుర్తించడం గుర్తించడం ఎవరితరం కావట్లేదు. ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేస్తేనే అవి అంది విచారణకు ఆదేశిస్తేనే లొ సుగులు బయటపడుతున్నాయి. ప్రతి ఉద్యోగి వారీగా సమగ్రవివరాలు తో బిల్లులు పెట్టాల్సి ఉంటుంది.బ్లీచింగ్, కాగితం, బల్బులు చివరకు గుండుసూది కొన్నా సమగ్ర బిల్లు పెట్టాల్సి ఉంటుంది దొంగ బిల్లులు పెడితే క్షేత్రస్థాయిలో దొరికిపోవడం ఖా యంగా కనిపిస్తోంది. పోర్టల్ ధ్వారా ఎప్పుడు అక్రమాల గుట్టు బయటపడుతుందని ఉన్నతాధికార్లు భావిస్తున్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

(1వపేజీ తరువాయి)

తెలిపారు. తాను కూడా ఎప్పుడు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ జరగబోవు సర్వేలో సంబం ధిత శాఖల నుంచి సేవ పొందిన లబ్ది దారులు సానుకూల స్పందన తెలియజేయవలసినదిగా ఆయన కోరారు. తద్వారా ఈ సంవత్సరము కూడా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మన రాష్ట్రం మొదటి స్థానం పొందేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సీహెచ్ గణపతి ఈజ్ ఆఫ్ దూ యింగ్ బిజినెస్ సర్వే గూర్చిన వివరాలు ఆయా శాఖల నోడల్ అధికారులకు, వివిధ శాఖల నుండి ఏకగవక్ష విధానం ద్వారా సేవలు పొం దిన లబ్దిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటే షన్ ద్వారా వివరించారు. అనంతరం వినా యక చవితి వేడుకలను ప్రజలు పర్యావరణ హితంగా జరుపుకోవాలని అవగాహన కల్పిస్తూ కాకినాడ జిల్లా కాలుష్య నియంత్రణ మండలి రూపొందిం చిన గోడపత్రికను కలెక్టర్ షణ్మోహన్ ఆవిష్కరిం చారు. ఈ సమావేశములో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ రమణా రెడ్డి, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫాక్టరీస్ నారాయణమూర్తి, గ్రౌండ్ వాటర్ డీడీ రాధాకృష్ణ, ఎంహెచ్ఓ డా పృధ్వి చరణ్ ఇతర అధికారులు, పరిశ్రమల శాఖ సిబ్బంది, అరుణ్ సందీప్, రాజేష్ కుమార్, సురేష్‌కుమార్ వివిధ అసోసియేషన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బురిడీ (1వపేజీ తరువాయి)

లేదని చెప్పడంతో ఈ తతంగం గురించి తెలియని ప్రజలు ఈ బ్రోకర్ల మాయలో పడి మరి కొంతమందిని తీసుకువచ్చేవారు. ఈ విధంగా పదుల సంఖ్యలో రుణ అవసరాలు కలి గిన వారిని వినియోగించి ఇప్పటివరకు రూ. 2.50 కోట్లు స్వాహా చేసినట్లు గుర్తించినట్లు ఎస్పీ వివరించారు. నిందితులకు సంబంధించిన ఆస్తు లను గుర్తించడం జరుగుతుందని వాటిని సీజ్ చేసి స్వాహా చేసిన సొమ్మును రికవరీ చేస్తామని ఎస్పీ ప్రతాప్ స్పష్టం చేశారు. అదే విధంగా నిందితుల బ్యాంకు అకౌంట్లను ఇప్పటికే సీజ్ చేశామని వీరి అకౌంట్ల ద్వారా ఎవరెవరికి సొమ్ము ట్రాన్స్ఫర్ చేశారనే విషయాలపై దర్యాప్తు కొనసాగుతుందన్నారు. అలాగే నకిలీ డాక్యు మెంట్లు ద్వారా రిజిస్ట్రేషన్ ఏ విధంగా చేశారనే దానిపై సైతం దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. పరిచయం లేని వ్యక్తులను ఇళ్లకు తీసు కు వెళ్ళవద్దని, అదేవిధంగా అపరిచిత వ్యక్తులకు ఆధార్ కార్డు, పాన్ కార్డు ఇతర వివరాలను అందించవద్దని ఎస్పి హితవు పలికారు. ఇటీవల కాలంలో ఇటువంటి మోసాలు భారీగా పెరిగా యని ఈ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆధారంగా చేసుకుని నిందితులు ఫేక్ బ్యాంక్ అకౌంట్లను సైతం సృష్టించి వాటిని ఇటువంటి నేరాలకు వినియోగిస్తున్నారని చెప్పారు. వాస్త వాలు తెలుసుకోకుండా బ్రోకర్లను నమ్మి వారిచ్చే కొద్దిపాటి సొమ్ముకు ఆశపడి బ్యాంక్ అకౌంట్ తీసి వారికి బ్యాంక్ పాస్బుక్, ఏటీఎం కార్డు అం దజేస్తున్నారని, అలా చేయడం వల్ల బ్యాంక్ అకౌంట్ నేరాలకు వినియోగించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని విషయం ప్రజలు గమ నించాలని ఎస్పి కిషోర్ సూచించారు. ఈ కేసు లో ఎంతో ప్రతిభ కనబరిచిన సీఐ కె.అశోక్ కుమార్‌ను ఎస్పీ కిషోర్ అభినందించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ ఎన్.సూర్య సూర్య చంద్ర రావు, వన్టౌన్ సిఐ సత్యనారాయణ, టూ టౌన్ సీఐ కే.అశోక్ కుమార్, టు టౌన్ ఎస్ఐ మధు రాజా తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం అండ

విశాలాంధ్ర - వీరవాసరం : ఉపాధ్యాయు లకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉం టుందని డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘు రామకృష్ణం రాజు తెలిపారు. జిల్లాలోని కొన్ని ఉపాధ్యాయ ముఖ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రఘురామ కృష్ణంరాజును కలిసి విన్నవించారు. ఎస్టియు జిల్లా శాఖ తరపున పుష్పగుచ్ఛం అంద జేసి ఒకరోజు ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి పెన్మెత్స ఆర్‌విఎస్‌సాయి వర్మ, ఎస్టియు ఆకివీడు మండల నాయకులు నాగ రాజు, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I BADIPATI IMMANIAL S/O ISSAC, Residence of 1-169/1, Tukkuluru Village, Nuzvid Mandal, Eluru District 521201. Do hereby solemnly affirm and sincerely state on Oath as follows:

I Here by declare that My Son Name is **BADIPATI UTHAM RAJU,** studied X- Class in your SEVENTH DAY ADVANTIST HIGHER SECONDRY SCHOOL, NUZVID UNIQUE ID 8279024, He passed I.C.S.E (Class X), No: 1244181/049, in 2024.

The I.C.S.E authorities issued my Son the STATEMENT OF MARKS and PASS CERTFICATE In that certificate My Son name as **UTHAM RAJU BADIPATI** instead of **BADIPATI UTHAM RAJU,** and Father Name is Mentioned as IMMANIAL BADIPATI instead of BADIPATI IMMANIAL, and mother name is Mentioned as **JYOTHI BADIPATI** instead of **BADIPATI JYOTHI** Hence I request to the School Authorities to Issue New STATEMENT OF MARKS and PASS CERTIFICATE With correct student name **BADIPATI UTHAM RAJU** and Father Name BADIPATI IMMANIAL and Mother Name **BADIPATI JYOTHI**

I hereby declare that the particulars furnished by me as stated above are correct and true to the best of my knowledge. I have not concealed or misrepresented any facts.

NAME CHANGE

I BADIPATI IMMANIAL S/O ISSAC, Residence of 1-169/1, Tukkuluru Village, Nuzvid Mandal, Eluru District 521201. Do hereby solemnly affirm and sincerely state on Oath as follows:

I Here by declare that My Daughter Name is **BADIPATI UNNATHI,** studied X- Class in your SEVENTH DAY ADVANTIST HIGHER SECONDRY SCHOOL, NUZVID UNIQUE ID 8683463, She passed I.C.S.E (Class X), No: 1255192/016, in 2025.

The I.C.S.E authorities issued my daughter's the STATEMENT OF MARKS and PASS CERTIFICATE In that certificate My daughter's name as **UNNATHI BADIPATI** instead of **BADIPATI UNNATHI,** and Father Name is Mentioned as **IMMANUEL BADIPATI** instead of **BADIPATI IMMANIAL,** and mother name is Mentioned as JYOTHI BADIPATI instead of **BADIPATI JYOTHI** Hence I request to the School Authorities to Issue New STATEMENT OF MARKS and PASS CERTIFICATE With correct student name **BADIPATI UNNATHI** and Father Name **BADIPATI IMMANIAL** and Mother Name **BADIPATI JYOTHI**

I hereby declare that the particulars furnished by me as stated above are correct and true to the best of my knowledge. I have not concealed or misrepresented any facts.

మట్టి వినాయకులను పుజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - వీరవాసరం: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉన్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని పర్యావరణానికి హితము చేసే మట్టి వినాయకుల తోనే చవితి పండుగను జరుపుకోవాలని పలువురు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పుజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో శ్రీమతి కొల్ల భాస్కరమ్మ మరియు వీరరాఘవులు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రం వీరవాసరం గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి మూడు వేల వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడవల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,వినాయక చవితి విశిష్ఠతను కాపాడేందుకు మనమందరము సమిష్టిగా కృషిచేయడం వల్ల ఒక గొప్ప మార్పును సాధించవచ్చు అని, సహజ రంగులతో మట్టి విగ్రహాలను తయారుచేయడం స్వచ్చతకు ఒక గొప్ప చిహ్నమే గాక ఖర్చులేనిది కూడా అని తెలిపారు."పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమం" కు సంబంధించిన కరపత్రాలను విగ్రహాలతో పాటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాలలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

- రికార్డు కన్నా ఎక్కువ రావడంతో 128 బస్తాలు సీజ్

విశాలాంధ్ర - గణపవరం: ఎరువులు పురుగు మందుల దుకాణాలపై ఏలూరు విజిలెన్స్ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు చేశారు. మండలంలోని, గణప వరం గ్రామంలో ఉన్న ఎరువులు దుకాణాలు, గోడౌలపై విజి లెన్స్ సిఐ శివరామకృష్ణ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పులవర్తి ఫెర్టిలైజర్స్ లో ఐపీఎల్ కంపెనీకి చెందిన పొటాష్ ఎరువులు ఈపాస్ బ్యాలెన్స్ కు భౌతిక నిల్వలకు 10 బస్తాలు వ్యత్యాసం రావడంతో మొత్తం నిల్వ ఉన్న 128 బస్తాలను సీజ్ చేశామని సిఐ తెలిపారు. దాని విలువ సుమారు రూ1లక్ష 84 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ వ్యత్యాసం వలన 6ఎ కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.ఎరువుల డీలర్లు అం దరూ ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని చట్ట విరుద్ధమైన పను లు ఏమీ చేయవద్దని ఎరువుల డీలర్లను హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ ఎస్ఐ సీతారాం, గణపవరం మండల వ్యవసాయ అధికారి రాయుడు స్వతంత్ర ప్రసాద్, కానిస్టేబుళ్లు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎంపీల ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - గణపవరం : పీఎంపీ అసోసి యేషన్ గణప వరం మండలం ఆధ్వర్యంలో క్షత్రియ సేవా సమితీ సహకారం తో మంగళ వారం గణపవరం మండలం కాశిపాడు గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రంలో మదర్ థెరిసా 115 వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి పశ్చిమగోదా వరి జిల్లా అధ్యక్షులు ఏఆర్ కే పరమేశ్వర్లు,తణుకు భాను హాస్పి టల్ వైద్యులు డాక్టర్ ఎస్ జీవన్ రవితేజ (ఎండి జనరల్ ఫిజీషి యన్) హాజరై ఉచిత వైద్య శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెర్లి నాగరాజు, అజయ్ బాబు, సూర్ప రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాన్, ఆదినారాయణ, జె రమేష్ రాజు, ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమలనే పూజించాలి

విశాలాంధ్ర - వీరవాసరం : పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ నడుం బిగిం చాలని, మట్టి వినాయక విగ్ర హాలతో పూజించాలని యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ అధ్యక్షులు గుండా రామకృష్ణ తెలిపారు. యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ పరిరక్షణకై వెయ్యి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలందరూ మట్టి గణపతి విగ్రహాలను ఏర్పటు చేసుకోని పూజలు చేసి పర్యావరణాన్ని కాపాడెందుకు సహకరించా లన్నారు. కార్యక్రమంలో బృందావనం నాగేంద్ర, డాక్టర్ బి లక్ష్మీ కళ్యాణి, కుంచె వేణు, గుండా స్వాతి, గొర్రె రాధా సులోచన, పి ప్రసాద్, కామిశెట్టి సాయిబాబా, పినిశెట్టి తాతాజీ, ముఖమట్ల దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - భీమవరం : శారీరక, మానసిక పరిపక్వత లేకుండా బాల్య వివాహాలు చేసుకుంటే ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు అన్నారు. మంగళవారం జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరం రుజువైతే రెండేళ్ల జైలుశిక్ష, లక్ష రూపాయల వరకూ జరిమానా విధించబడుతుందని తెలిపారు. బాల్యవివాహాలు అనర్ధాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలని ఆయన సూచించారు. చదువులపై దృష్టి సారించి మంచి భవిష్యత్తు దక్కించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యూటన్, జిల్లా ఇంటర్ విద్యాశాఖధికారి ప్రభాకర రావు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డి.పుష్పరాణి, కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్రరాజు, ప్యానల్ న్యాయవాదులు బి.సురేష్ కుమార్, ఎన్.సుధీర్, పి.అంబేద్కర్, మీడియేషన్ న్యాయవాది కె.విజయ లక్ష్మి, ఐసిడిఎస్ సిడిపిఒ డి.అనిల్ కుమారి, పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌ను తరలించొద్దు

విశాలాంధ్ర - భీమ వరం : కలెక్టరేట్‌ను భీమ వరం నుంచి తరలిస్తే ఉద్య మస్తామని కాంగ్రెస్ పార్టీ భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ అంకెం సీతారామ్ అన్నారు. కలెక్టరేట్ ను జిఓ ప్రకారం భీమవరం అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో నిర్మించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రకాశంచౌక్ లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరం మార్కెట్ యార్డు కు జిల్లాలోని అన్ని ప్రాంతా లతో రోడ్డు కనెక్టివిటీ ఉందని దీన్ని పి4 సాకుతో మారుమూల ప్రాంతా నికి తరలిస్తే సహించేదిలేదన్నారు. తరలింపు వార్తలపై కేంద్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే, బిజెపి, టిడిపి, జనసేన ప్రముఖులు చోద్యం చూస్తు న్నారని ఆయన విమర్శించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టా నం దృష్టికి తీసుకువెళ్లి భారీగా ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

విశాలాంధ్ర - లింగపాలెం : గ్రామా లను, నివసించే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉం చడంలో ప్రజలు భాగ స్వాములు కావాలని జిల్లా పరిషత్ సీఈవో శ్రీహరి కోరారు. పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా యడవల్లిలో ఈయన పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి సమా వేశాన్ని నిర్వహించారు. చెత్త ద్వారా సంప దను సృష్టించుకోవచ్చని దీనిపై ప్రజలు అవగాహన పెంచుకోవాలని తెలిపారు.తడి,పొడి చెత్తను వేరు, వేరుగా డంపింగ్ యార్డులకు తరలించాలని,చెత్తను సేకరించడం లో పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని తెలిపారు.చెత్త రహిత గ్రామాలుగా ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దాలని అన్నారు. పరిశుభ్రతగా ఉండటంవల్ల వ్యాధులు దరి చేరవని గ్రామాలలో ఉండే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమములో మండలపరిషత్ అభివృద్ధి అధికారి కె.వాణి డిప్యూటీ మండల పరిషత్ అభివృధి అధికారి సుందరి పంచాయతీ కారుదర్శులు బాలకృష్ణ, సుగుణరాజు, రాజు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

గోతులతో గొల్లుమంటున్న ప్రయాణికులు

- అధికారులు కనికరం లేకుండా ఉన్నారంటూ ప్రయాణికుల ఆవేదన

విశాలాంధ్ర - లింగపాలెం : గోతులు పడిన రహదారిలో ప్రయాణికులు గొల్లు మంటున్నారు. ఏలూరు - చింతలపూడి ప్రధాన రహదారిలో ధర్మాజీ గూడెం, మఠం గూడెంలోని ఈమార్గానికి గోతులు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గోతులు వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్న రహదారుల శాఖధికారులు కనికరం లేనట్లుగా వ్యవ హరిస్తున్నారని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన చెందుతు న్నారు. గోతులు పడిన మార్గంలో కాస్త దూరానికి వాహ నాలు వెళ్ళటానికి ఎక్కువ సమయం పడుతుంది.పెద్ద వాహనాల నుంచి ద్విచక్ర వాహనాల వరకు ప్రయా ణికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.ఈమార్గంలో గోతులు చిన్నవిగా ఉన్నప్పుడు వాటిని పూడ్చించాలని ప్రజలు మొరపెట్టుకున్నా సంబంధిత అధికారులు ఆలకించలేదని, ఇప్పుడు ఈ గోతులు పెద్దవి అయ్యాయని ప్రయాణి కులు వాపోతున్నారు. చిన్నవిగా ఉన్నప్పుడే గోతులను పూడ్చితే పెద్దవి అయ్యేవి కాదని ప్రజలు అంటున్నారు. గోతులు పెద్దవిగా ఉండటంతో ప్రయాణానికి కష్టంగా మారింది.ఈగోతులను దాటుకొని వెళ్ళటం గగనంగా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈగోతులను పూడ్చించాలని ప్రయాణికులు కోరుతున్నారు.కనికరం లేకుండా వ్యవహరించవద్దని అధికారులకు మొరపెడుతున్నారు.

ఆధునిక వ్యవసాయం దిశగా రైతుల అడుగులు

ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర - ఉంగుటూరు : రైతులు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారని అ దిశగా ఎన్డీవీ ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుందని ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మ రాజు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కిసాన్ డ్రోన్లు ఇద్దరు లబ్ధిదారులకు ఎమ్మెల్యే ధర్మరాజు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రోన్లు ఉపయోగించడం వల్ల ఎరువులు, పురుగుమందులు తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో పిచికారి చేసుకోవచ్చన్నారు.నానో యూరియా, నానో డి ఏపి వంటి లిక్విడ్ ఎరువులను కూడా ఈ డ్రోన్ ద్వారా పిచికారి చేసుకోవచ్చన్నారు.మండలంలో ఆసక్తిగల రైతులు ఎవరైనా డ్రోన్స్‌ని సబ్సిడీ ద్వారా పొందవచ్చన్నారు. స్వయంగా ఈ డ్రోన్‌ను పని చేసే విధానాన్ని వరి పొలంలో ఎమ్మెల్యే పరీక్షించి చూశారు. ఈ పథకంలో డ్రోన్ విలువ రూ.9,80,000 కాగా సబ్సిడీ రూ 7,80,000గా ఉన్నాయి రైతులు గ్రూప్ రూ.2,00,000 కటాలని ఏవో ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పొత్తూరి కృష్ణంరాజు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పంది రాంబాబు, చేబ్రోలు సొసైటీ చైర్మన్ కడియల రవి శంకర్, మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, కూటమి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులతో ప్రజలకు మెరుగైన సేవలు

విశాలాంధ్ర - నరసాపురం : ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు స్మార్ట్ రైస్ కార్డులను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు.తెలగా కళ్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ ఆధారిత "స్మార్ట్ రైస్ కార్డులను" పంపిణీ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , పౌర సరఫరా మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భారీ స్థాయిలో పంపిణీ చేస్తున్నారన్నారు. లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందుతాయన్నారు. కార్యక్రమంలో టీడీపీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, ఎమ్మార్వో అయితం సత్యనారాయణ, కొల్లు పెద్దిరాజు, జక్కం బాబ్జి, కోటిపల్లి వెంకటేశ్వరరావు, మైల వసంతరావు, కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, వాతాడి ఉమా, బందెల రవీంద్ర, గంటా కృష్ణ, దేశనేది గంగాధర్, పొన్నాల నాగబాబు, పోలిశెట్టి నళిని, అంబటి అరుణ, తోట అరుణ, కొప్పద కృష్ణవేణి, బొమ్మిడి కృష్ణమూర్తి, ఇంజేటి మేరీరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి

విశాలాంధ్ర - భీమడోలు : సేవాకార్యక్రమాలు చేపట్టడం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం పెంపొదించవచ్చని భీమడోలు మానస స్కూల్ కరస్పాండెంట్ యలమర్తి రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం మథర్ థెరిస్సా జయంతి సందర్భంగా భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం స్కూలు టెన్త్ విద్యార్థులు తమ సొంతనిధులతో గ్రామంలోని పేదలకు, వృద్ధులకు నిత్యావసరాలు, దుప్పట్లు, వస్త్రాలు, భోజనం, మందులను అందజేశారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ యలమర్తి రవీంద్రకుమార్ మాట్లాడుతూ మథర్ థెరిస్సా జయంతి పురస్కరించుకుని గత 15సంవత్సరాలుగా తమ పాఠశాలలోని టెన్త్ విద్యార్థులు పేదలకు వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని, ఈ ఏడాది 139మంది టెన్త్ విద్యార్థులు పాల్గొన్నారన్నారు. సేవాకార్యక్రమాలు చేపట్టడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, విద్యార్థులకు చిన్ననాటి నుంచే సేవాకార్యక్రమాలపై అవగాహనా కల్పించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

చదువులలో ఆణిముత్యాలు

- జాతీయస్థాయిలో 258వ ర్యాంకు సాధించిన భాను శ్రీ

విశాలాంధ్ర - కలిదిండి : ఉన్నత చదువులలో ఆణిముత్యాలుగా రాణిస్తున్నారు అక్క చెల్లెలు. కలిదిండి మండలం భాస్కరరావుపేట గ్రామానికి చెందిన పాల. రాంబాబు, రమాలక్ష్మి దంప తులు కిరాణా, ఫాన్సీ షాపు నిర్వహిస్తూ తమ ఇద్దరు కుమార్తెలను ఉన్నత చదువులు చదివిస్తున్నారు. పెద్ద కుమార్తె హరిత వెటర్నరీ విభాగంలో మాస్టర్ వెటర్నరీ సైన్స్ కోర్స్ పూర్తిచేసి జన్యు శాస్త్రం జీవులపై పి హెచ్ డి చేస్తున్నది. రెండవ కుమార్తె భాను శ్రీ గుంటూరు మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ జనరల్ కోర్స్ పూర్తి చేసి పీజీ కోర్సు కు జరిగే నీట్ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా జాతీయస్థాయిలో 258 ర్యాంకు సాధించినట్లు తల్లిదండ్రులు తెలిపారు. తమ ఇద్దరు పిల్లలు చదువులలో రాణించడం సంతోషంగా ఉందని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుతున్నామని భాను శ్రీ తెలిపారు. వైద్య రంగంలో విశేష సేవలు అందించాలని తపనతో చదువుతున్నామని అన్నారు. డాక్టర్ హరిత, భానుశ్రీలకు గ్రామస్తులు పలువురు అభినందనలు తెలియజేశారు.

వైఎన్ కాలేజీ విద్యార్థులకు ఇండియన్ నేవీలో ఉద్యోగాలు

విశాలాంధ్ర - నరసాపురం : వై ఎన్ కళాశాల విద్యార్థులు ఇండియన్ నేవీలో ఉద్యోగాలు సాధించడం అభినందనీయమని సెక్రటరీ డా. అందే రామ సతీష్ అన్నారు. కళాశాలలో మూడోవ సంవత్సరం బీబీఏ విద్యార్థి ఎ. లీలా కృష్ణ, ఇంటర్ పూర్తి చేసిన స్టాన్లీ బెన్ హర్ నేవీలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని వారిని సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.సీ హెచ్ కనకరావు, పీజీ ఇన్చార్జి డైరెక్టర్ డా. ఆర్.పార్థసారథి, వైస్ ప్రిన్సిపల్ డా. కె ఎస్ వీ రంగారావు, బెజవాడ వెంకట రత్నం, డీన్ డా గంధం శ్రీరామకృష్ణ, ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. రామకృష్ణ, కె ఎస్ వీ రమణ, డా. చినిమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

రావిచర్లలో శ్రీకృష్ణ గ్రామోత్సవం

విశాలాంధ్ర - నూజివీడు : రావిచర్ల గ్రామంలో ప్రబోధ సేవా సమితి, హిందూ జ్ఞాన వేదిక , మాజి ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలతో గ్రామోత్సవం నిర్వహించారు. శ్రీకృష్ణాష్టమి రోజున శ్రీకృష్ణుడికి గ్రామంలో ఏర్పాటు చేసిన మండపంలో 11 రోజులు పాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం శ్రీకృష్ణుడిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రబోధ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

క్యూఆర్ కోడ్ ఏర్పాటుతో సురక్షిత ప్రయాణం : ఎస్పీ

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : ఆటోలకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రయాణికులు సురక్షితమైన ప్రయాణం చేయవచ్చని ఏలూరు జిల్లా ఎస్పీ కే.ప్రతాప్ శివ కిషోర్ చెప్పారు. ప్రయాణికులకు ఆటోలపై నమ్మకం కలిగించి పోలీసులు భరోసా కల్పించేందుకే ఈ క్యూఆర్ కోడ్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. ఏలూరు ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో సిద్ధం చేసిన క్యూఆర్ కోడ్ స్టిక్కర్లను మంగళవారం ఏలూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఎస్పీ ఆటో డ్రైవర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికులు ఎటువంటి భయాందోళన చెందకుండా అభద్రతాభావం లేకుండా సురక్షిత ప్రయాణం చేసేందుకు ఈ క్యూఆర్ కోడ్ స్కానర్లు పూర్తి భరోసా ఇస్తాయన్నారు. ప్రయాణికుల రక్షణ పోలీసుల బాధ్యతని, ఇందులో భాగంగానే ఏలూరు నగరంలో ఉన్న 3465 ఆటోలకు క్యూఆర్ కోడ్ స్కానర్ స్టిక్కర్లు ఏర్పాటు చేశామన్నారు. ఏలూరు నగరంలోని ఈ ఆటోలన్నిటికి కలిపి ఒక పోర్టల్ ఏర్పాటు చేశామని, ఆ పోర్టల్లో ఆటోల పూర్తి సమాచారం నిక్షిప్తం చేస్తామన్నారు. ప్రయాణికులు ఆటో ఎక్కినప్పుడు ఆటో ముందు భాగంలో ఉన్న టిపి నెంబర్ గాని లేదా ఆటో వెనుక భాగంలో ఉన్న పేరు గుర్తుపెట్టుకున్నా గాని వెంటనే సదరు ఆటో పూర్తి వివరాలు ఈ పోర్టల్ ద్వారా గుర్తించవచ్చన్నారు. అంతేకాకుండా ప్రయాణికులు ఆటోలకు ముందు భాగంలో ఉన్న క్యూఆర్ కోడ్ స్కానింగ్ చేసి తమ కుటుంబీకులు, సన్నిహితులకు షేర్ చేయడం వల్ల ఎటువంటి ప్రమాదం సంభవించే అవకాశాలు ఉండవన్నారు. ఇప్పటివరకు ఏలూరు నగరంలో గల 2000 ఆటోలకు క్యూఆర్ కోడ్ స్కానర్లు అందజేశామని, త్వరలోనే మిగిలిన ఆటోలు అన్నిటికి క్యూఆర్ కోడ్ స్కానర్లు అందించి ప్రయాణికులకు ఆటోలో సురక్షిత ప్రయాణంపై మరింత అవగాహన కల్పిస్తామని ఎస్పీ కిషోర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు, టూ టౌన్ సిఐ అశోక్ కుమార్, త్రీటౌన్ సిఐ కోటేశ్వరరావు, ఆటోయూనియన్ నాయకులు లీలా కృష్ణ, సూరిబాబు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన పోలీసులు

విశాలాంధ్ర – జీలుగుమిల్లి : నియోజకవర్గంలో నీ ప్రజలు భద్రంగా నమ్మకంగా ఉండే విధంగా శాంతిభద్రతల పటిష్టంగా అమలు చేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పోలీసులకు సూచించారు .మంగళవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పోలీసులు కలిశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలతో పోలీసులు సమన్వయం కలిగి ఉండాలని అన్నారు .యువత మత్తు పదార్థాలు వాడకాన్ని అరికట్టడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. జూదం, మద్యం అక్రమ రవాణా వంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశించారు. ప్రజలకు నమ్మకం కలిగే విధంగా ప్రతి ఫిర్యాదుని సమయానికి పరిష్కరించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి ,పోలవరం, కుకునూరు, సిఐలు బి వెంకటేశ్వరరావు, పి.బాల సురేష్ బాబు, రమేష్ బాబు, జీలుగుమిల్లి ఎస్సై వి క్రాంతి కుమార్ తో పాటు నియోజకవర్గం లో ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుప్పెడు బియ్యం సేకరణ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాలకు సంబంధించిన బెస్ట్ ప్రాక్టీసెస్‌లో భాగంగా గుప్పెడు బియ్యం సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తప్పనిసరిగా ప్రతి చివరి మంగళవారం గుప్పెడు బియ్యాన్ని తీసుకొని వచ్చి సామాజిక సేవలో భాగస్వాములవాలని సూచించారు. అనంతరం దేవాలయాల వద్ద ఉన్న పేదలకు ఆ బియ్యాన్ని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.కె. స్వరూప రాణి, కె.వి గణేష్ కుమార్, ఎన్ వి ఎన్ వి శ్రీనివాసరావు, డాక్టర్ సిహెచ్ చైతన్య డాక్టర్ జి వెంకట్రావు డాక్టర్ జి వెంకటరమణ, డాక్టర్ షేక్ పర్వీన్, పీ భాస్కరరావు, మోహినన్నారి, బాల మణికంఠ,వెంకన్న బాబు,పివి రమేష్, పిడి స్వాతి, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సాయానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు స్వ చ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని మానవతా సంస్థ కొయ్యలగూడెం అధ్యక్షులు మందపాటి రామకృష్ణ పేర్కొ న్నారు. కొయ్యలగూడెం ఎస్సీ కాలనీకి చెందిన దిద్దే రాజకుమారి అనారోగ్యంతో విజయవాడలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని రాజకుమారి కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మానవతా సంస్థ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి మాన వతా ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేస్తూ పలు సేవా కార్యక్ర మాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పానాపల్లి వెంకటేశ్వరరావు, నక్క బాబి, చవ్వా రాము, వి ఎస్ ఎన్ స్వామి, బాబు జగజీవన్ రామ్ యూత్ అధ్యక్షుడు బొబ్బర చిట్టిబాబు, జినిగి నాగరాజు, మానవతా సంస్థ శాఖ సభ్యులు పాల్గొన్నారు.

తొలగించిన ఆరోగ్య, వికలాంగ పింఛనుదారులు అప్పీల్ చేసుకోవాలి

విశాలాంధ్ర – భీమవరం : జిల్లాలో అనర్హతతో తొలగించిన ఆరోగ్య, వికలాంగ పింఛనుదారులు తమకు అన్ని అర్హతలున్నాయని భావిస్తే పింఛన్లకు దరఖాస్తులు చేసుకుంటే మళ్లీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టరేట్ కార్యాలయం వర్గాలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వారు మాట్లాడుతూ గతంలో ఆరోగ్య పింఛన్ పొందుతున్న 1510 మందిని వైద్య బృందాలు ఇంటింటికి వెళ్లి తనిఖీ చేయగా వారిలో 658 మంది అర్హత వారిగా గుర్తించడం జరిగిందన్నారు. మిగిలిన వారిలో 603 మంది దివ్యాంగుల పెన్షన్ నకు, 84 మందిని వృద్ధాప్య పెన్షన్ లు పొందుటకు వైద్య బృదము గుర్తించగా 165 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగిందని తెలిపారు. వికలాంగుల పెన్షన్లు 27,591 మంది తీసుకుంటుండగా ఇప్పటి వరకు 15.532 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 13,534 మందిని అర్హులుగా గుర్తించడం జరిగిందని వీరిలో 181 మందిని వృద్ధాప్య పెన్షన్ లకు అర్హులుగా గుర్తించగా ఇప్పటివరకు జరిగిన వైద్య పరీక్షల్లో 1817 మందిని అనర్హులుగా గుర్తించడం జరిగింది. దివ్యాంగుల పెన్షన్ అప్పీల్ ప్రక్రియకు అనర్హులుగా నోటీసు అందుకున్న వారు, తాము అర్హులమని భావించినట్లయితే మండల పరిషత్ అభివృద్ధి అధికారి, లేదా మునిసిపల్ కమిషనర్ను సంప్రదించి, తమ అర్జీని సమర్పించుకుంటే అధికారులు మీ అర్జీని పెన్షన్ పోర్టల్లో అప్లోడ్ చేస్తారని, షెడ్యూల్ ప్రకారం ఆసుపత్రికి పిలిచి పరీక్షలు నిర్వహిస్తారని వారు తెలిపారు.

అత్యుత్తమ అధ్యాపకుడిగా దేవానంద కుమార్ ఎంపిక

విశాలాంధ్ర - మండవల్లి: భారతదేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు,పాలిటెక్నికల్ కళాశాలల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అధ్యాపకులు 21 మందికి జాతీయ స్థాయి బెస్ట్ టీచర్ అవార్డులను భారతదేశ ఉన్నత విద్యా మంత్రిత్వ శాఖ ప్రకటించారు.వారిలో మండవల్లి గ్రామస్తులు (లేటు) మెండా హిజ్కియ, తెరిసమ్మల తృతీయ సంతానం డా.మెండా దేవానంద్ కుమార్ ఎం.ఏ,బీఈడీ,ఎంఈడి,ఎన్.ఈ.టి,ఎంఫిల్, పి.హెచ్.డి తెలుగు శాఖ అధ్యక్షులు జాతీయ స్థాయిలో 19వ స్థానంలో నిలిచారు.న్యూఢిల్లీ లో సెప్టెంబర్ 5న రాష్ట్రపతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా అవార్డును అందుకోనున్నారు.తర్వాత ప్రధానమంత్రి ఏర్పాటు చేసే ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొనబోతున్నారు.వీరు గత సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2024 లో పొంది ఉన్నారు.మండవల్లి గ్రామానికి ఇంతటి గుర్తింపు తీసుకొచ్చినందుకు మండవల్లి గ్రామ సర్పంచ్ మెండా ఝాన్సీ, సురేష్ బాబు గ్రామస్తులు శుభాభినందనలు తెలిపారు.

సెల్యూట్ ఎస్పీ సార్, చిన్న సాయం, పెద్ద ప్రయోజనం

విశాలాంధ్ర - లింగపాలెం : ఇంట్లో నిరుపయోగంగా ఉన్న వస్తువులను దుర్వినియోగం చేయకుండా ఎదుటివారికి అందించటం వల్ల ఉపయోగపడతాయని ఏలూరులో ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ప్రారంభించిన కైండ్నెస్ వాల్ కు ధర్మాజీగూడెంకు చెందిన అక్కతమ్ముడు అనేక వస్తువులను ఈకేంద్రానికి ఇచ్చారు.సి.ఆర్.ఆర్ పాఠశాలలో చదువుతున్న సొంగా. సన్నిత,ప్రజిత్ సహాయ్ ఉపయోగపడే వస్తువులను ఈకేంద్రానికి అందించారు.ఈ చిన్నారులు ఇద్దరూ ఎస్పీకి సెల్యూట్ చేశారు. ఎస్పీ ఇటువంటి కేంద్రాన్ని నెలకొల్పటం వల్ల తమకు సహాయం చేయాలనే ఆలోచన వచ్చిందని అక్కతమ్ముడు తెలిపారు. వీరితోపాటు వీరి తండ్రి మిత్రదీప్ పౌండేషన్ వ్యవస్థాపకులు సందీప్ ఉన్నారు.

కొల్లూరి రియన్ష్ జాతీయస్థాయిలో గుర్తింపు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ గుండె వైద్య నిపుణులు కొల్లూరి లక్ష్మణ్ కుమారుడు కొల్లూరి రియన్ష్ జాతీయస్థాయిలో అరుదైన గుర్తింపు పొందడం జరిగిందని లక్ష్మణ్ తెలిపారు. తమ కుమారుడు 101 కౌరవుల పేర్లు అతి తక్కువ సమయంలో 48.10 సెకండ్లలో అనర్గళంగా వేగంగా కచ్చితత్వంతో చెప్పి అరుదైన జాతీయ స్థాయి రికార్డును నెలకొల్పాడని , ఇప్పటిదాకా ఈ విభాగంలో ఉన్న రికార్డులను చేదించి, అతి చిన్న వయసులోనే అతి తక్కువ సమయంలో చెప్పడం ద్వారా హర్యానాకు చెందిన ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ సంస్థ రియన్ష్ ప్రతిభ ను గుర్తించి ఆగస్టు 21వ తేదీన అధికారిక ప్రకటన చేసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ సూపర్ హీరో గుర్తింపు ఇచ్చిందని లక్ష్మణ్ తెలిపారు. తమ కుమారుడికి చిన్న వయసులోనే జాతీయ గుర్తింపు రావడం ఆనందదాయకంగా ఉందని తల్లి తండ్రులు డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ సౌభాగ్యలక్ష్మి, కుటుంబసభ్యులు పేర్కొ న్నారు. గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తూ బాలుడికి అభినందనలు తెలిపారు.

నీట్ ర్యాంకర్ దివ్యకు సత్కారం

విశాలాంధ్ర - భీమవరం : వైద్య విద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జాతీయ ప్రవేశ అర్హత పరీక్ష (నీట్) యుజి పరీక్షా ఫలితాల్లో భీమవరానికి చెందిన పి.దివ్య 652 వ ర్యాంక్ సాధించడం సంతోషకరమని చైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు రాయప్రోలు భగవాన్, మంతెన రాంకుమార్ రాజు, సభ్యులు వబిలిశెట్టి శ్రీ వెంకటేశ్వర్లు, డా" కట్రెడ్డి సత్యనారాయణ, రాయప్రోలు శ్రీనివాస మూర్తి, బొండా రాంబాబు,భట్టిప్రోలు శ్రీనివాసరావు, కోట్ల నాని అన్నారు. చైతన్య భారతి నాటక పరిషత్ కార్యాలయంలో మంగళవారం దివ్య ను అభినందించి సత్కరించారు. తమ ప్రతిభతో జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం గర్వించదగ్గ విషయమన్నారు. వైద్య వృత్తి ద్వారా భవిష్యత్ లో ప్రజలకు సేవలందించాలని అన్నారు. కార్యక్రమంలో వెస్ట్ బెర్రీ డైరెక్టర్ నడింపల్లి మహేష్, కొండేటి శివకుమార్, కనగర్ల రామకృష్ణ, డాక్టర్ సూర్యారావు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలు వాడాలి

విశాలాంధ్ర - నరసాపురం : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలనే వాడాలని ఎమ్మెల్యే నాయకర్ అన్నారు. నరసాపురం పట్టణంలోని సామాజిక సేవాకర్త కంచర్ల కాశీ విశ్వేశ్వర రావు ఏర్పాటు చేసిన మట్టి వినాయక ప్రతిమ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 15ఏళ్లుగా కాశీ విశ్వేశ్వర రావు మట్టి విగ్రహాలు స్వయం గా తయారు చేసి ప్రజలకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. సమాజం లో పర్యావరణం పరిరక్షణపై అవగాహన కల్పించడం ధ్యేయంగా కృషి చేస్తున్నారన్నారు. ఈ ఏడాది 15వేలు విగ్రహాలు పంపిణీ చేయడం మంచి శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటిపల్లి వెంకటేశ్వర రావు, గంగాధర్, పోలిశెట్టి సాంబ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలే వినియోగించాలి

విశాలాంధ్ర-దేవరపల్లి : పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలే పూజకు వినియోగించాలని దేవరపల్లి పరమేశ్ బయోటెక్ మొక్కజొన్న ఫ్యాక్టరీ చైర్మన్ తేతలి ఉపేంద్రరెడ్డి ఎండి ఆనంద స్వరూప్ పేర్కొన్నారు. దేవరపల్లిలో మంగళవారం దేవరపల్లికి చెందిన పెడసన గంటి ట్రస్టు ఆధ్వ ర్యంలో ట్రస్ట్ చైర్మన్ పెరసనగంటి సాయిబాబు స్వగృహం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరమేశు బయోటెక్ మొక్కజొన్న ఫ్యాక్టరీ చైర్మన్ తేతల ఉపేంద్ర రెడ్డి ఎండి ఆనంద స్వరూప్ మాట్లాడుతూ పెడసనగంటి ట్రస్ట్ 2013లో ఏర్పాటైందని అప్పటి నుండి ప్రతి సంక్రాంతి భోగి రోజున పేదలకు వస్త్రదానం దుప్పట్లు చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. ఇదేవిధంగా ప్రతి సంవత్సరం వినాయక చవితి ముందు రోజున మట్టి వినాయకుని విగ్రహాలు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు పెరసనికంటి ట్రస్టు కృషి చేస్తుందన్నారు. పెడసనగంటి సూర్యనారాయణ శర్మ లక్ష్మీకాంతం దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సత్య, రాజ్యలక్ష్మి, మౌనిక, విఖ్యాత్, శ్రావణి దేవరపల్లి అయ్యప్ప గురుస్వామి, తీగల బలరామయ్య, పెన్నమణి పవన్ ఉదగిరి శ్రీనివాస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోటరీ సెంట్రల్ క్లబ్ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-నిడదవోలు : విద్యా, వైద్యం వంటి సామాజిక సేవలతో పాటు వ్యక్తిగత అత్యవసర సేవలు అందించడంలోను రోటరీ క్లబ్ఆఫ్ నిడదవోలు సెంట్రల్ సభ్యులు ఎప్పుడూ ముందుంటారని క్లబ్ అధ్యక్షులు పైడి సురేష్,కార్యదర్శి నల్లూరి చంద్ర కిరణ్ అన్నారు. నిడదవోలు వాస్తవ్యురాలు సూరిశెట్టి తులసి ఆర్థికంగా వెనుకబడి క్యాన్సర్ వ్యాధితో బాధ పడుతూ వైద్యం ఖర్చులు లేక ఆర్థిక ఇబ్బందులు గురవుతుంది. విషయం తెలుసుకున్న రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు సెంట్రల్ సభ్యుల ఆర్థిక సహకారంతో వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20వేలు తులసికి అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు పైడి సురేష్, కార్యదర్శి నల్లూరి చంద్ర కిరణ్, కోశాధికారిగోనెల వీర వెంకట సత్యనారాయణ, బీఎన్ వి ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు సత్కారం

విశాలాంధ్ర-తాళ్లపూడి : ప్రజాసేవలో ప్రభుత్వ అధికారులు, మీడియా మధ్య కోఆర్డినేషన్ అవసరమని, తాళ్లపూడి ప్రెస్ క్లబ్ సభ్యులు లోపాలను ఎత్తి చూపుతూ ప్రజలకు సక్రమ పరిపాలన అందించటంలో అధికారులతో మంచి కో ఆర్డినేషన్ కొనసాగిస్తారని కొవ్వూరు రూరల్ సీఐ విజయబాబు, తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి తదితరులు పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ద్వారా ఉత్తమ సేవ పురస్కారాలు పొందిన అధికారులకు తాళ్లపూడి ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు. ఆగస్టు 15న సేవ పురస్కారాలు అందుకున్న కొవ్వూరు సి.ఐ విజయబాబు, తాళ్లపూడి ఎస్సై టి.రామకృష్ణ, తాళ్లపూడి ఎంపీడీఓ వేణుగోపాల రెడ్డి, ఎం.ఈ.ఓ.2 నెహ్రూజి, గోపాలపురం ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, అన్నదేవరపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా.స్వర్ణలత, వైద్య సిబ్బంది నవీన్, రాయ్, శ్రీనివాస్లను దుశాలువాతో పూలమాలతో సత్కరించి మెమోంటో అందచేశారు. కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, ఎం.ఈ.ఓ బాలామణి, డా.అన్నపూర్ణ, వ్యవసాయ శాఖాధికారి రుచిత తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్, సభ్యులు గుప్తా, గోపాల్ కృష్ణ, రామకృష్ణ, శ్రీనివాస్, రాజా, చినబాబు, నాగేంద్ర తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫార్మ్స్ వితరణ

విశాలాంధ్ర-కరప : కరప నక్క సూర్య నారాయణమూర్తి జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతున్న విద్యార్థినులకు కరప గ్రామానికి చెందిన మేడిశెట్టి అప్పలస్వామి కుమారుడు డాక్టర్ సత్య స్వరూప్ 48000 వెచ్చించి రెండు జతల యూనిఫార్మ్సను విద్యార్థులకు అందించారు. సత్య స్వరూప్ సేవలును పలువురు ప్రశంసించారు. పోలిశెట్టి తాతీలు, నక్క సత్తిబాబు, నక్క శ్రీనుబాబు, చోడిశెట్టి సత్యనారాయణ, నక్క యేసు, అధ్యాపకులు అభినందించారు.

సాంప్రదాయంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

విశాలాంధ్ర-దేవరపల్లి: మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాంప్రదాయ బద్ధంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలని దేవరపల్లి సీఐ బి.నాగేశ్వర నాయక్ ఎస్సై వి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. దేవరపల్లి కాకర్ల వీర్రాజు సుబ్బాయమ్మ కళ్యాణ మండపంలో మంగళవారం మండలంలో అన్ని గ్రామాల వినాయక ఉత్సవకమిటీ సభ్యులతో ఉత్సవాల నిర్వహణపై అవగాహన సదస్సు దేవరపల్లి పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నాగేశ్వర నాయక్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ముఖ్యంగా ఉత్సవ నిర్వహణ కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్ట నుండి ఊరేగింపు వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో ప్రతి మండలానికి పది మంది సభ్యులతో కూడిన స్క్వాడ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ పంపించిన పోస్టర్లను సీఐ బి నాగేశ్వర నాయక్ ఎస్సై సుబ్రహ్మణ్యంలు విడుదల చేశారు. ఈ సందర్భంగా భక్తి భావంతో గణేష్ ఉత్సవాల నిర్వహణకు ముం దుకు వచ్చిన కమిటీలను అభినందించారు. ఈ సమావేశంలో దేవరపల్లి మండలంలో 15 పంచాయతీలకు చెందిన ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పామ్ ఆయిల్ మొక్కలు నరికివేత

- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన బాధితుడు

విశాలాంధ్ర-రాజానగరం : తమ పది ఎకరాల పొలంలో కొంత మంది దౌర్జన్యంగా ప్రవేశించి పామ్ ఆయిల్ మొక్కలు నరికేవేసరని వంక మల్లిఖార్జున స్వామి (మల్లిబాబు) అన్నారు.ఇందుకు సంబంధించి స్థానిక విలేఖరులకు పత్రిక ప్రకటనను విడుదల చేశారు. దీనిలో భాగంగా తమకు న్యాయం చేయాలంటూ రాజానగరం పోలీసులు సోమవారం ఆశ్రయించారు.ఈ సందర్భంగా బాధితుడు మల్లిబాబు మాట్లాడుతూ మండలంలోని కానవరం గ్రామ పరిధిలోని జిరాయితీకి చెందిన 298/6, 298/7, 298/8 నంబర్లోని 4.85 ఎకరాల భూమితో పాటుగా ఎల్పి నం బర్ 3159, 3164, 3298, 3300, 3585 నంబర్లలోని 5.25 ఎకరాల భూమిని ఇతరులు ద్వారా కొనుగోలు చేసి ప్రభుత్వం నుండి పాస్ పుస్తకం,అడంగల్ వంటి హక్కుదారులు పత్రాలు గతం లోనే పొందినట్లు చెప్పారు. ఈ నేపధ్యంలో కానవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి వీర వెంకట్రావు అతని అనుచరులు సోమవారం రాత్రి అక్రమంగా చొరబడి పై సర్వే నంబర్లలో 525 పామ్ ఆయిల్ మొక్కలను రాత్రికి రాత్రి నరికేశారన్నారు. పంట నాశనం చేయడంతో పాటు బోరు మోటారు దొంగిలించినట్లు చెప్పారు. పామాయిల్ మొక్కలు నరికి వేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని బాధితుడు మల్లిబాబు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-కడియం: పేదలకు, వ్యాధి గ్రస్తులకూ, అనాథలకూ పరిచర్యలు చేసిన గొప్ప వ్యక్తి మదర్ థెరిస్సా అని నవీన్ అన్నారు. కడియం మండలం, పొట్టిలంక గ్రామం, లూథరన్ ఛర్చ్ ఆవరణలో, మదర్ థెరిస్సా సేవా సంఘం ఆధ్వర్యంలో, మదర్ థెరిస్సా 116వ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నవీన్ మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అల్బేనియా దేశానికి చెందిన మదర్ థెరిస్సా భారతదేశ పౌరసత్వం తీసుకుని, మిషనరీస్ ఆఫ్ చారిటి సంస్థను స్థాపించి, ఆమె చేసిన మానవసేవలను కొనియాడారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా సేవా సంఘం అధ్యక్షుడు నక్కా వెంకటరత్నరాజు, కార్యదర్శి అర్థాల కుమార్ బాబు, న్యాయవాది బడుగు సత్తిబాబు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్కా చంటిబాబు, కొల్లపు వీరన్న, కొండేపూడి చిన్ని, నక్కా ఆనందకుమార్, గుమ్మడి అర్జున్, బడుగు గణేష్, నక్క బాబీ, బడుగు వెంకీ, దాసి రాజు, యాళ్ల సురేష్, నెల్లి తేజ, నక్క రాజు, నెరిమెల్లి ప్రవీణ్ కుమార్, బడుగు రూపీలియ్యా, నక్క అనుబాబు తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడినే పూజిద్దాం

విశాలాంధ్ర-రాజానగరం : పర్యావరణానికి హాని చేయని వినాయకుని మట్టి విగ్రహాలను పూజిం చాలని దివ్య విద్యాసంస్థలు వైస్ చైర్మన్ బర్ల విజయ్ అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మండల కేంద్రమైన రాజానగరంలోని విద్యార్థులు నడుం కట్టి మట్టి గణపతి మట్టితో, ఆకులతో, పిండి, కాగితాలతో గణనాధుని ప్రతిమలను భక్తిశ్రద్ధలతో మంగళవారం తయారు చేసి అందరిని ఆశ్చర్యపరిచారు. కొంతమంది చిన్నారులు వినాయక వేష ధారణ ధరించి చూపరులను ఆకర్షించారు.ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ విద్యార్థులు పర్యావరణ హిత వినాయక విగ్రహాల తయారు చేశారన్నారు. ఈ దివ్య స్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకార సంఘం బలోపేతానికి ప్రభుత్వం కృషి

- ఆన్లైన్ సభ్యత్వం నమోదులో జాగ్రత్తలు వహించాలి

- ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ

విశాలాంధ్ర - రాజానగరం, సీతానగరం : మత్స్యకార సంఘం బలోపేతానికి ఎన్డిఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామ కృష్ణ అన్నారు. మత్స్య శాఖ అధికారులు, కోటి, కనుపూరు, రాజంపేట, నరేంద్రపురం తదితర గ్రామాల మత్స్యకార సంఘాల సభ్యులతో కలిపి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బత్తుల మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంఘాల పనితీరు మెరుగు పడే విధంగా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. అన్ని సంఘాలు బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సుకు జిజియూ సన్నద్ధం

- జిజియూ చాన్సలర్ కె.సత్యనారాయణ రాజు

విశాలాంధ్ర-రాజానగరం : తమ విశ్వవిద్యాలయం నందు ఈ నెల 28 నుండి రెండు రోజుల పాటు హరిత ఆర్థిక వ్యవస్థ అంతర్జాతీయ సదస్సు నిర్వహించేందుకు జిజియూ సిద్ధమవుతున్నట్లు గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జిజియూ) చాన్సలర్ కెవివి సత్యనారాయణ రాజు అన్నారు. ఇందుకు సంబంధించి పత్రిక ప్రకటనను మంగళవారం స్తానిక విలేఖరులకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జిజియూ నందు ఈ నెల 28,29 తేదీల్లో హరిత ఆర్థిక వ్యవస్థ, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు, కృత్రిమ మేధ ఆధారిత హరిత సాంకేతి కతలు అనే అంశంపై అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశామన్నారు.తైవాన్ లోని నేషనల్ సన్ యాట్-సెన్ యూనివర్సిటీ భాగస్వామ్యంతో, నేషనల్ సైన్స్ అండ్ టెక్నాలజీ కౌన్సిల్, తైవాన్ సౌజన్యంతో జరగనున్న ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా చెన్నైలోని టిఈసిసి డైరెక్టర్ జనరల్ స్టీఫెన్ ఎస్.సి.హెచ్,గౌరవ అతిథిగా ఐసిఏఆర్-సిటిఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ ఎం. శేషు మాధవ్ హాజరు కానున్నారన్నారు.సదస్సు ద్వారా ఫ్యాకల్టీ సభ్యులు, రీసెర్చ్ స్కాలర్లు, ఇండస్ట్రీయల్ ప్రొఫెషనల్స్, విద్యార్థులు అంతర్జాతీయ స్థాయి జ్ఞానం పొందే అవకాశం లభిస్తుందని, అందరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

రక్తదాన శిబిరం



విశాలాంధ్ర-సీతానగరం: మదర్ థెరిస్సా ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా మదర్ థెరిస్సా 115వ జన్మదినం పురస్కరించుకొని డాక్టర్ బాబు ఆధ్వర్యంలో రక్త శిబిరం నిర్వహించారు. మంగళవారం సీతానగరం గ్రామంలో మదర్ థెరిస్సా సెంటర్లో డాక్టర్ బాబు ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ముఖ్య అతిథిగా పలు సేవా కార్యక్రమాలు జరిగాయి. దీనిలో భాగంగా థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కేక్ కటింగ్ చేసి పంచుకున్నారు. అలాగే సుమారు 100 మంది రక్తదానం, దివ్యాంగులకు విల్ చైర్స్, ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సర్కిల్ అధ్యక్షుడు డాక్టర్ బాబు 129వ సారి రక్తదాన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ మదర్ థెరిస్సా చేసిన సేవలను ఆదర్శంగా తీసుకొని ఇప్పటివరకూ ఈ మదర్ థెరిస్సా ఫ్రెండ్స్ సర్కిల్ ద్వారా 29వేల యూనిట్ల రక్త సేకరణ చేసి ప్రజలకు అందించినందుకు ప్రత్యేకంగా అభినందించారు. అలాగే ప్రతీ ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, మండల అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కరుట్టూరి హరిబాబు, మాజీ ఎంపీపీ పెందుర్తి దేవదాసు, వలవల వెంకటరాజు, కుంచా భాస్కరరావు, మట్టా వసంతరావు, చలమల సుజీరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లను, శంకుస్థాపన, ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-సామర్లకోట : సామర్లకోట పట్టణంలో పలు వార్డులలో నిర్మించనున్న సీసీ రోడ్లులకు శంకుస్థాపన, నిర్మించిన సీసీ రోడ్లుల ప్రారంభోత్సవాలు మంగళవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్పచే ఘనంగా నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం, బీపీఎస్ నిధులు సుమారు రూ.30 లక్షల ఖర్చుతో నిర్మించనున్న రత్నరాజు హాస్పిటల్ ఎదురుగా గల సీసీరోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఇటీవల నిర్మించిన మఠం సెంటర్ నుంచి నిమ్మతోట వరకు నిర్మించిన సిమ్మెంట్ రోడ్డును, సామర్లకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన సిమ్మెంట్ రోడ్డును, లారీ స్టాండ్ వద్ద నిర్మించిన సిమ్మెంట్ రోడ్డును, పట్టణంలోని గాంధీనగర్ ప్రాంతంలో నిర్మించిన సిమ్మెంట్ రోడ్డును ఆయన ప్రారంభించారు. సందర్భంగా రాజప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పట్టణ అభివృద్ధితో రోడ్లు డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య టీడీపీ నాయకులు అడబాల కుమార స్వామి, బదుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, కౌన్సిలర్లు బలుసు వాసు, దేవళ్ల జయలక్ష్మి, శివప్రసాద్, పైన్నీ శ్రీనివాసరావు, పడాల వీరబాబు, నిమ్మకాయల కిరణ్, కంచర్ల సుష్మా మోహిని, జనసేన నాయకులు సరోజ, వాసు, మంచం సాయి తదితరులు పాల్గొన్నారు.

ధరిత్రి రక్షిత సమితి కృషి అభినందనీయం : జేసీ

విశాలాంధ్ర-కాకినాడ : పర్యావరణ పరిరక్షణకు జల కాలుష్య నివారణకు ధరిత్రి రక్షిత సమితి చేస్తున్న కృషి అభినందనీయమని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పేర్కొన్నారు. కాకినాడ భానుగుడి సెంటర్‌లో ధరిత్రి రక్షిత సమితి ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ధరిత్రి రక్షిత సమితి ప్రెసిడెంట్ సిమకుర్తి సురేఖ అధ్యక్షత వహించగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్యఅతిథిగా పాల్గొని మట్టి గణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాకినాడ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి మట్టి గణపతి విగ్రహాలను తీసుకువెళ్లారు. ఈసందర్భంగా జెసి రాహుల్ మీనా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ కొమిరిశెట్టి నరసింగరావు, ట్రెజరర్ సిమకుర్తి మురళీకృష్ణ, సభ్యులు కృష్ణకుమార్, మణికంఠ, డా అలపాటి శ్రీనివాస్, డా నాగేంద్ర కుమార్, మృత్యుంజయ రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఆత్రేయపురం : మండల కేంద్రంలోని కోనసీమ తిరుమలగా పేరు గాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు మంగళవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు డీఈ ఉదయ్ కుమార్, ప్రముఖ దాత ముదునూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు. పరిశీలనలో భాగంగా ఆలయ ఉత్తర, దక్షిణ ద్వారాల వెడల్పు పనులు, భక్తుల సౌలభ్యం కోసం క్యూలైన్ల ఏర్పాటు, అలాగే వకుళమాత అన్నదాన భవనం నిర్మాణం వంటి పలు కార్యక్రమాల పురోగతిని వారు పరిశీలించారు. వకుళ మాత అన్నదాన భవనంలో ఏర్పాటు చేయబోయే బాయిలర్లు, వంటశాల ఆధునిక సదుపాయాలు తదితర అంశాలపై అధికారులు సమగ్రంగా చర్చించారు. ఆలయ అభివృద్ధి పనులు సమయానికి నాణ్యతతో పూర్తయ్యేలా కృషి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ విభాగానికి సూచనలు ఇచ్చారు.

హెచ్ఐవి పై అవగాహన

విశాలాంధ్ర-పిఠాపురం : ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్ర సంస్థ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణం అర్బన్ హెల్త్ సెంటర్లో హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనేజర్ దుర్గాభవాని ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమం జరిగింది. ఆశ వర్కర్లు ఎయిడ్స్ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు సునీత గాయత్రి నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

నీలపల్లి చెక్‌పోస్ట్ వద్ద వ్యక్తి దారుణ హత్య

విశాలాంధ్ర-తాళ్లరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం నీలపల్లి చెక్ పోస్ట్ సమీపంలో మరళీ నగర్ వద్ద అర్ధరాత్రి హత్య యానాం కాకి వారి వీధిలో నివసిస్తున్న పాలెపు శ్రీను (48)ను రాళ్ళతో కొట్టి హత్య చేసి సీసీ రోడ్ ప్రక్కన ఇసుక గుట్టలో తలను తొక్కేసి వదిలేసారు. మృతదేహాని గుర్తించిన నైట్‌రౌండ్స్ తిరుగుతున్న యానాం పోలీసులు, యానాం ఎస్పై పునీత్‌రాజ్, ట్రాఫిక్ ఎస్ఐ నూకరాజు క్రైమ్ టీమ్ ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, ఘటన తాళ్లరేవు మండల లిమిట్స్‌లో జరగడంతో కోరంగి ఎస్ఐ సత్యనారాయణరెడ్డి ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహం వెలికితీసి హత్యకు గురైన వ్యక్తి ప్రొక్లైన్ డ్రైవర్ శ్రీనుగా గుర్తించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు తెలిపారు.

"ఏఐ సాధనాలు విద్య, పరిశోధన" శిక్షణ

విశాలాంధ్ర-గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ, ఏఐఎంఎల్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏఐ సాధనాలు విద్య, పరిశోధన పై శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ ఆన్‌లైన్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు ఎఐ సాధనాలు, కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్స్ సిద్ధాంతాలు, డిఫ్యిట్, గ్రేడ్ స్కోప్, ఎడ్యుకేఫ్ ఏఐ, బ్రిస్క్ ఏఐ, ఖాన్మిగో, ఖాన్ అకాడమీ, నెప్కిన్ ఏఐ, టాక్టిక్, నోషన్ ఏఐ, ఎలిసిట్, రీసెర్చ్ రాబిట్, సిస్పేస్, క్విల్ బోట్, వర్డ్‌ట్యూన్, పేపర్‌పాల్, ట్రింకా, టైపింగ్ కామ్, క్విజిజ్, రోడ్ మ్యాప్, సునో ఏఐ, క్లాడ్, డీప్‌సీక్ ఏఐ, గామా ఏఐ, లియోనార్డో ఏఐ, డాల్ ఇల వంటి విషయాలను సూత్రంగా అర్థం చేసుకోవడంతోపాటు ప్రాక్టికల్ డెమోలకు ప్రత్యక్షంగా లబ్ధి పొందారు. డిప్యూటీ ప్రో వైస్ ఛాన్సలర్ డా ఎం శ్రీనివాసరెడ్డి ఈ శిక్షణలో విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మీద అవగాహన పెరుగుతుందని తెలిపారు. ముగింపు కార్యక్రమంలో డా ఎం శ్రీనివాసరెడ్డి, డా ఎంబి శ్రీనివాస్, డా ఎస్ రమాశ్రీ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

జాలెం తాతారావుకు ప్రతిష్టాత్మకమైన భీమ్ రత్న అవార్డు

విశాలాంధ్ర-మామిడికుదురు: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన జాలెం తాతారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదిక నుండి ప్రతిష్టాత్మకమైన భీమ్ రత్న అవార్డును అందుకోను న్నారు. ఈ మేరకు నగరం గ్రామంలో జాలెం తాతా రావు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా తండ్రి జాలెం తాతారావుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదిక భీమ్ రత్న అవా ర్డును ఆగస్ట 29వ తారీఖు శుక్ర వారం నగరం గ్రామంలో నిర్వ హించబోయే ఒక కార్యక్రమంలో ప్రధానం చేయబోతున్నట్లు దళిత చైతన్య వేదిక కార్యవర్గ సభ్యుల నుండి లిఖితపూర్వకంగా లేఖ అందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదిక నుండి ప్రతిష్టాత్మ కమైన భీమ్ రత్న అవార్డు మా తండ్రి జాలెం తాతా రావుకు రావడం చాలా ఆనందంగా ఉందని కుటుం బ సభ్యులు తెలిపారు. అవార్డు ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దళిత చైతన్య వేదికకు జాలెం తాతారావు కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఆగస్ట్ 29వ తారీఖున ఉద యం 10 గంటలకు జరగబోయే అవార్డు ప్రధా నోత్సవ కార్యక్రమానికి దళిత, బహుజన సంఘాల నాయకులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాల నేతలందరూ పాల్గొనాలని కుటుంబ సభ్యులు కోరుతున్నట్లు తెలిపారు.

మట్టి విగ్రహాలు ఉచితంగా పంపిణీ

విశాలాంధ్ర - కాకినాడ : స్థానిక ఇంద్రపాలెం కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ఆధ్వర్యంలో పచ్చదనం-పరిశుభ్రత, మరియు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పండుగ సందర్భంగా పురస్కరించుకొని వినాయకుని మట్టి విగ్రహాలను గ్రామస్తులందరికీ ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ టీ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ విభాగం కో ఆర్డినేటర్ వైఆర్ఎల్ చౌదరి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీలో ర్యాంకు సాధించిన గుత్తుల పద్మావతికి సన్మానం

విశాలాంధ్ర - కాట్రేనికోన : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన డీఎస్సీ పరీక్షల్లో జిల్లాస్థాయిలో 108వ ర్యాంకు కాట్రేనికోనకు దక్కింది. కాట్రేనికోన గ్రామ శివారు వేట్లపాలెంకి చెందిన గుత్తుల పద్మావతి ఎస్ జిటి విభాగంలో 86 మార్కులు సాధించి జిల్లాలో 108వ ర్యాంకును సాధించింది. ఈ సందర్భంగా పంచాయతీ సభ్యులు వాసంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో ర్యాంకు సాధించిన విద్యార్థిని గుత్తుల పద్మా వతికి దుశాలువ కప్పి స్థానికులు ఘనంగా సత్కరిం చారు. పేదరికంలో పుట్టిన పద్మావతి చిన్ననాటి నుండి పట్టుదలతో చదివి ఉపాధ్యాయురాలుగా ఎంపిక అవ్వడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. బాల బాలికలు ఆమెను ఆదర్శంగా తీసుకున్నట్లయితే జీవితంలో రాణిస్తారని ఈ సందర్భంగా ఉద్బోధించారు.

ఎంపీడీవోకు కలెక్టర్ సత్కారం

విశాలాంధ్ర-సామర్లకోట : రెడ్ క్రాస్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నందు రెడ్ క్రాస్ ఉత్తమ సేవలకు సామర్ల కోట మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కె హిమమహేశ్వరీ రెడ్‌క్రాస్ సిల్వర్ మెడల్ కాకినాడ జిల్లా కలెక్టర్ & రెడ్‌క్రాస్ జిల్లా చైర్మెన్ షన్మోహన్ సగిలి చేతులమీదుగా సత్కారం అందుకున్నారు. రెడ్ క్రాస్ అవార్డుల ప్రధానోత్సవం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యా లయంలో మంగళ వారం నిర్వహించారు. రెడ్ క్రాస్ నిర్వాహ బృందం వైడి రామారావు తదితరులు హిమామహేశ్వరి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సామర్లకోట మండల పరిషత్ ఉద్యోగుల బైరవమూర్తి, బి సతీష్, ఇతర కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

ఉప్పాడలో అలల జోరు

ధ్వంసమైన బీచ్ రోడ్డు

– బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఉప్పాడ కాకినాడ బీచ్ రోడ్ లో అలల తాకిడి అధికంగా ఉంది. బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా ఎగసి పడుతున్న రాకాసి అల లకు ఉప్పాడ శివారు రంగంపేట సమీప ంలో బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడం, మరోపక్క రాకాసి అలలు రోడ్డుపైకి ఎగసి రావడ ంతో అటుగా వెళ్లే వాహనదారులు బిక్కుబిక్కుమంటూ ప్రయాణాలు సాగిస్తు న్నారు. కొంతమంది ద్విచక్ర వాహనదారులు అలలు ఎగసపడి రోడ్డుపైకి రావడంతో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. మరోపక్క రంగంపేట, పల్లిపేట మత్స్యకార కాలనీలోకి సముద్రపు నీరు చేరుకుంటుంది అలలు తాకిడి అధికంగా ఉన్నప్పుడు అధికారులు వాహనదారులను దారి మళ్లీస్తే బాగుంటుందని లేనిపక్షంలో ప్రమాదాలు చోటు చేసుకుంటాయని పలువురు తెలుపుతున్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే వాడాలి

విశాలాంధ్ర-అమలాపురం : వినాయక చవితి సందర్భంగా సర్ సివి రామన్ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేసి వాటిని అందరూ వాడాలని కోరుతూ తమ తమ నైపుణ్యంతో మట్టి గణపతి విగ్రహాలను తయారుచేశారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ ఆర్ వేణు గోపాల రావు, ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కే పెద్దిరాజు, హెచ్ఎం జి రాజా అభినందించారు.

విద్యానిధిలో మదర్ థెరిస్సా జయంతి

విశాలాంధ్ర-అమలాపురం : అమలాపురం విద్యానిధి పాఠశాలలో "మదర్ థెరీసా" జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మదర్ థెరీసా జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఆమె యొక్క గొప్పతనం గురించి విద్యానిధి విద్యాసంస్థల డైరెక్టర్ ఆకుల బాపన్న నాయుడు పిల్లలకు అనేక విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్యామల మహాలక్ష్మి, స్కూల్ ప్రిన్సిపాల్ మాధవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య హాస్టల్‌లో ర్యాగింగ్ కలకలం

శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర-అమలాపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం శంకరగుప్తం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి గుర్రం విన్సెంట్ ప్రసాద్ (16) పై సహచర విద్యార్థుల పైశాచికత్వం దాడి చేసి ఐరన్ బాక్స్‌తో పొట్ట భాగం, చేతులపై విచక్షణ రహితంగా వాతలు పెట్టడాన్ని సీపీఎం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని నిర్లక్ష్యంగా వ్యవహరించిన శ్రీ చైతన్య యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కన్వీనర్ కారంంవెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజోలు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కాలేజీలలో ర్యాగింగ్ నియంత్రణకి పటిష్టమైనటువంటి చర్యలు తీసుకోవాలని ఘటనకు కారణమైనటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో సిపిఎం పార్టీ నాయకులు సిహెచ్ సూర్యప్రకాష రావు, పీతల రామచంద్ర రావు, తాడు శ్రీరామ మూర్తి, బుంగ సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి

విశాలాంధ్ర-పెద్దాపురం: పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పెద్దాపురం ఆర్డీఓ కె శ్రీరమణి అన్నారు. మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాల విద్యార్థులచే తయారు చేసిన మట్టి వినాయక ప్రతిమలను మంగళవారం పాఠశాల ప్రిన్సిపాల్ రాయవరపు సత్య ఆధ్వర్యంలో ఆర్డీఓ శ్రీరమణి, ఎస్ఐ మౌనికలతో పాటు వివిధ శాఖల అధికారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆర్డీఓ శ్రీరమణి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు విభిన్న ప్రతిభావంతులైన విద్యార్థులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గణపతి పూజలకు రంగుల వినాయకుల కంటే మట్టి వినాయకులతో పూజ చేసుకోవాలని, పర్యావరణాన్ని కాపాడాలని ఆర్డీఓ శ్రీరమణి అన్నారు. పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు సూచనల మేరకు ప్రిన్సిపాల్ సత్య పాఠశాల సిబ్బందితో కలిసి వినాయక మట్టి ప్రతిమలను ఆయా శాఖల అధికారులకు అందజేశారు. పాఠశాల ఏఓ వేణు, సిబ్బంది విశాల, ప్రవలిక, విభిన్నప్రతిభావంతులైన విద్యార్థులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడునే పూజించండి

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీలో ఉన్న శ్రీవాణి విద్యా నికేతన్ విద్యార్థినీ, విద్యార్థులచే తయారు చేసిన మట్టి వినాయకుడు బొమ్మలతో ఊరంతా తిరుగుతూ మట్టి వినాయకుడును పూజించండి, పర్యావరణాన్ని కాపాడండి అంటూ నినాదాలు చేశారు. వారి వెంట ఉపాధ్యాయురాలు చిట్టూరి విజయలక్ష్మి పాల్గొన్నారు.

సేవకు మారుపేరు మదర్ థెరిస్సా

వైసీపీ నేత రమణారావు

విశాలాంధ్ర-అమలాపురం : సేవకు మారుపేరు ప్రేమకు ప్రతిరూపంగా ప్రపంచాన్ని దయ కరుణతో నింపిన మదర్ థెరిస్సా ఆదర్శనీయమూర్తి అని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీని యర్ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు అన్నారు. అమలాపురం గుడ్ సీడ్ ఫౌండేషన్ కార్యాలయంలో మంగళవారం మదర్ థెరిస్సా జయంతిని ఘనంగా నిర్వహిం చారు. మదర్

థెరిస్సా చిత్రపటానికి రమణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తన దేశం కాని భారతదేశంలో ఎంతోమంది అనాథలను అభాగ్యులను కుష్టు రోగులను తన సొంత కుటుంబీకులుగా భావించి అక్కున చేర్చుకుని సేవలందించిన మదర్ థెరిస్సా చరిత్రలో చిరస్మరణీ యులుగా మిగిలిపోతారని రమణారావు కొని యాడారు. కార్యక్రమంలో భీమనపల్లి సర్పంచ్ పెయ్యల రాజ్‌కుమార్, ఉప్పలగుప్తం వైసిపి ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పరమట రాజశేఖర్, పందిరి సుబ్బరాజు, నేరేడుమిల్లి శ్రీనివాసరావు, గంటా లక్ష్మీ ప్రసాద్, నేలపూడి సుగంధ కుమార్, కుంచే అర్జున్, రాజేష్ పాల్గొన్నారు.

రైతుల భూముల జోలికి రావద్దు

విశాలాంధ్ర-యు కొత్తపల్లి : కొమరగిరిలో సాగు చేసుకుంటున్నా రైతుల జోలికి రావద్దని రైతు సంఘం నాయకులు జి అప్పారెడ్డి అన్నారు. బాధిత రైతులకు మద్దతుగా సోమవారం కలెక్టర్ కార్యాలయం దగ్గర బాధిత రైతులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బాధిత రైతులు వివరాలు తెలిపారు. కొమరగిరి గ్రామంలోని సర్వే నెంబర్ 121,122లోగల 20 ఎకరాల భూమిని 40 మంది రైతులు 90 సంవత్సరాలుగా కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్న తరుణంలో రైతులను వెళ్ళగొట్టేందుకు దేవస్థానం భూములు అనే పేరుతో వేరే గ్రామస్తులు ఆ భూముల్లోకి వెళ్లి ప్రస్తుతం సాగు చేసుకుంటున్న పేద రైతులను జనసేన పార్టీ అండదండలతో అడ్డుకుంటున్నారని ఏ విధమైన ఆధారాలు లేక పోయినప్పటికీ గతంలోనే దేవస్థానం వారు ఆ భూములు మా దేవస్థానానికి చెందిన భూములు కాదని చెప్పిన భూమిని కొనుగోలు చేసి సాగు చేస్తున్న పేద రైతులను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. డిప్యూటీ సీఎం, నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ నాగేశ్వరరావు, చంద్రరావుతో పాటు పలువురు మహిళా రైతులు పాల్గొన్నారు.

ఆందోళనతో రైతు మృతి : కొమరగిరి గ్రామానికి చెందిన కంది పిల్లి చంద్రరావు అనే రైతు భూమి కోల్పోతామని ఆందోళనతో మంగళవారం మృతి చెందినట్లు రైతులు గుల్లపల్లి కృష్ణ, రాజశేఖర్ తెలిపారు. గత కొన్ని సంవత్స రాలుగా కొమరగిరి గ్రామంలో పంట పండించుకుంటున్న చంద్రరావుకు మండల రెవెన్యూ అధికారులు భూమిపై ఎటువంటి హక్కు లేదని నోటీసులు జారీ చేయడంతో అప్పటికే అనారోగ్యంతో బాధపడుతున్న రైతు చంద్రరావు ఆందోళనతో మృతి చెందినట్లు తెలిపారు.

ప్రాచీన కోలాట కళను ప్రోత్సహించాలి : డాక్టర్ చప్పిడి

విశాలాంధ్ర-కాకినాడ : సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ పిల్లలందరూ నేర్చుకుంటూ అలాగే మన ప్రాచీన కోలాట కళను నేర్చుకోవాలని ప్రోత్సహి ంచాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. కరప మండలం కరప గ్రామంలో శ్రీ సీతారామ కోలాట భజన మండలి ఆధ్వర్యంలో చిన్నారులకు కోలాట కల నేర్చుకున్న వారికి గజ్జె పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజమండ్రి వద్ద కొవ్వూరు గ్రామానికి చెందిన గురువు రోహిణి కుమార్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు సుమారు 550 పైగా ఈ కోలాట కళకు సంబంధించి భజన మండలి ఏర్పాటు చేయటం జరిగిందని, అయితే ఈ కళ నేర్చుకోవడం వల్ల భక్తిభావము, హరినామస్మరణ మరియు ఆరోగ్యం చాలా బాగుంటుందని ఈ కళను ఇంకా ముందుకు తీసుకెళ్లాలని ముందు ముందు తన వంతు సహకారం అందిస్తానని డాక్టర్ చప్పిడి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సానా సతీష్ బాబు ఫౌండేషన్, గ్రామంలోని చాలామంది దాతలు సహకరించారు. గోపిశెట్టి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా ఈ గజ్జె పూజ నిర్వహించి రాత్రి 12 గంటల వరకు భక్తి పరవశంతో ప్రజలు ఆనంద పరవశించారు. కార్యక్రమంలో తెలుగుదేశం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దేవు వెంకన్న, మహిళా అధ్యక్షురాలు కోనా వెంకటలక్ష్మి, బిజెపి మండల అధ్యక్షులు పద్మావతి, జనసేన నాయకులు కొండబాబు, భోగిరెడ్డి గంగాధర్, యాళ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గోపాలపురం : గ్రామీణ పల్లె ప్రాం తాల్లోని ప్రజలకు వైద్యం విద్య పై మానవత స్వచ్ఛ ంద సంస్థ నిరంతరం సేవలందిస్తుందని గోపాలపురం మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు తెలిపారు. మంగళవారం మండలంలోని గోపవరం గ్రామంలో మానవత మండల శాఖ ఆధ్వర్యంలో "ఉచిత మెగా వైద్య శిబిరం" ఏలూరు ఆశ్రమం హాస్పటల్ వారిచే నిర్వహించారు. మానవతా మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు మాట్లా డుతూ ఈ క్యాంప్ లో ఉచితంగా వైద్యంతో పాటు మందులు ఎక్సరే, స్కానింగ్, కంటి పరీక్షలు, ఈసీజీ, పరీక్షలు ఉచితంగా నిర్వహించి పలు రకాలైన రోగులకు గైనకాలజిస్ట్, చిన్న పిల్లల, చర్మవ్యాధి, ఎముకలు కీళ్ళకు సంబం ధించిన, ముక్కు గొంతు చెవి, జనరల్ మెడిసిన్ వైద్య సేవలు అనుభవజ్ఞులైన వైద్యులచే అందిస్తున్నామన్నారు. మానవత వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి ఆశయాలు మేరకు విద్య, వైద్యం ప్రధాన ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ ఎండపల్లి కవిత శేఖర్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 రోగులను పరీక్షించి ఉచితంగా మందులు తో పాటు మరియు పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆశ్రమం హాస్పిటల్ డాక్టర్స్ అందరికీ మానవత మెమెంటో తో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ట్రెజరర్ గడ జోగేంద్ర ప్రసాద్, జుత్తుగ సూర్య చంద్రం, మానవత సభ్యులు ఆర్ హేమంత్ సిఆర్పి కొయ్య నాగరాజు, గ్రామ ప్రజలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సహకార సంఘం పై ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-కాజులూరు : కాజులూరు మండలంలోని కోలంక మండల కేంద్రమైన కాజులూరు గ్రామనకు మంగళవారం కరప సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు కే బాబురావు, మండల వ్యవసాయ అధికారి వి అశోక్, కోలంక పిఏసిఎస్ సొసైటీని ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీలో భాగంగా వ్యవ సాయ శాఖ మంత్రివర్యులు ఆదేశాలు అనుసరించి, రైతాంగానికి యూరియా ఇతర ఎరువులు కొరత రాకుండా చూసే ఉద్దేశంతో, సొసైటీ నందు గల యూరియా నిల్వలు, రికార్డులు, క్షుణ్ణంగా పరిశీ లించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంచాలకులు కే బాబురావు మాట్లాడుతూ, రైతులకు అధిక యూరియా వినియోగం ఏ మాత్రం ఉపయోగకరం కాదని, దాని కారణంగా భూసారానికి నష్టం కలిగిస్తుందని తెలియపరుస్తూ, యూరియాకి ప్రత్యామ్నాయంగా నానో యూరియా వినియోగంపై రైతులుగా అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. స్థానిక పిఏసిఎస్‌లకు రికార్డు నిర్వహణపై సూచనలు చేసి, రైతాంగానికి యూరియా కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం మధ్యాహ్నం కాజులూరు మం డలం కేంద్రం నందుగల, మన గ్రోమోర్ సెంటర్ నందు గల ఎరు వుల నిల్వలను, విజిలెన్స్ బృందం తనిఖీ చేసి, ఈ బృందం మన గ్రోమోర్ సెంటర్ నందు గల ఎరువులు నిల్వలు, రికార్డుల నందు నమోదు చేసిన నిల్వలు, ఒకే విధంగా ఉన్నాయో లేదో పరిశీలించిన అనంతరం, స్టోర్ మేనేజర్‌కు యూరియా నిల్వలను అతి జాగ్రత్తగా రైతులకు పంపిణీ చేయాలని తెలియజేశారు. ఈ తనిఖీలో విజిలెన్స్ బృందం వ్యవసాయ అధికారి అశోక్, వీఆర్వో తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అమర వీరుల దినోత్సవ కార్యక్రమాలు

- విజయవంతం చేయాలని వామపక్షాల నేతల పిలుపు

- స్మార్ట్‌మీటర్ల పేరుతో భారాలు మోపుతున్న చంద్రబాబు

విశాలాంధ్ర-ఏలూరు: బషీరాబాగ్ విద్యుత్ ఉద్యమ అమరుల దినోత్సవం సందర్భంగా 28 న నిరసన కార్యక్రమాలు, ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని జిల్లాలో పట్టణ , మండల కేంద్రాలలో నిర్వహించాలని వామపక్ష పార్టీల నాయకులు వామపక్ష శ్రేణులకు పిలుపు నిచ్చారు. స్థానిక ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాల యంలో వామపక్ష పార్టీల నాయకుల సమావేశం సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ రవి అధ్యక్షతన మంగళ వారం జరిగింది. సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బీ వెంకట్రావు మాట్లాడుతూ, 2000లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్ర బాబు నాయుడు విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపితే రాష్ట్రంలో ఉన్న వామపక్ష పార్టీలు సాగించిన పోరాటాలలో ఆగస్టు 28న బషీర్‌బాగ్ ఘటనలో ముగ్గురు ఉద్యమ కారులు అమరులయ్యారన్నారు. అదే చంద్రబాబు విడిపోయిన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల బిల్లును రాష్ట్రంలో అమలు చేస్తూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగిస్తూ రాష్ట్ర ప్రజానీకం పై భారాలు మోపడానికి ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపును విరవించు కోవాలని, ఇప్పటికే ప్రజలపై మోపిన ట్రూఅప్ చార్జీలు, ఇంధన సర్దుబాటు చార్జీల పేరుతో భారాలు మోపి ప్రజలకు అనేక ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం కల్పిస్తున్నదని వారు పేర్కొన్నారు. విద్యుత్ అమరుల స్ఫూర్తితో రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం చంద్రబాబు నేతృత్వంలో ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారా లను రద్దు చేసుకోవాలని కోరుతూ ఆగస్టు 28న రాష్ట్రంలో ఉన్న పది వామపక్ష పార్టీలు నిరసన, ప్రతిజ్ఞ కార్యక్రమా నికి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఏలూరు నగరంలో ఈనెల 28న ఉద యం 10 గంటలకు ఏలూరు పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద, జిల్లాలో అన్ని మండల, పట్టణ కేంద్రాలలో నిరసన, ప్రతిజ్ఞ కార్యక్రమాలు చేపట్టాలని మంగళవారం జరిగిన సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో సీపీఐ ఏలూరు జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటే శ్వరరావు, ఏలూరు ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ, ఏలూరు నగర కార్యదర్శి పంపన రవి కుమార్, సీపీఐ ఎంఎల్ న్యూడెమో క్రసీ నాయ కులు ముంగం అప్పారావు, నవుడు నెహ్రూ బాబు, పైడి మురళి, కాకి నాని, వర్మ, సీపీఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి ఏ లక్ష్మీ ఇందిర, సీపీఐ నాయ కులు కొండేటి రాంబాబు సిపిఎం నాయ కులు వైయస్ కనకారావు, ఎం ఇస్సాక్, జె. గోపి పాల్గొన్నారు.

లాగుడు బండ్ల ముఠా కార్మికుల కూలీ 7 శాతం పెంపు

- ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ రీజనల్ చైర్మన్ అప్పలనాయుడు సమక్షంలో ఒప్పందం

- ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ అనుబంధ ఉమ్మడి జిల్లా లాగుడు బండ్ల ముఠా కార్మిక సంఘాల సమావేశంలో నేతలు

విశాలాంధ్ర-ఏలూరు : ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ అనుబంధ ఉమ్మడి జిల్లా లాగుడు బండ్ల ముఠా కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశం ఏలూరు వన్ టౌన్ రైతు బజార్ ఆవరణలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ఉమ్మడి ముఠా కార్మిక సంఘాల నాయకులు గడసాల రాంబాబు, పుప్పాల కన్నబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఐఎఫ్టియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ ఏలూరు నగరంలో వివిధ పచారీ షాపులలో లోడింగ్ అన్ లోడింగ్ హమాలీ కార్మికులుగా పనిచేయుచున్న కార్మికులకు కార్మిక వర్గ ప్రతినిధులకు ఏలూరు మర్చంట్ సాంబార్ అసోసియేషన్, వర్తక వాణిజ్య వ్యాపారస్తులకు సంప్రదాయ పద్ధతుల్లో కూలి రేట్ల ఒప్పంద చర్చలు రెండు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయన్నారు. అయితే 2025 ఏప్రిల్ 9వ తేదీ నాటికి కూలిరెట్ల ఒప్పంద కాలపరిమితి ముగిసినది, రెండు సంఘాల తరఫున విడివిడిగా కూలి రేట్ల పెంచాలని చాంబర్ అసోసియేషన్ లేఖ అందజేశామన్నారు. కానీ నేటికీ చాంబర్ అసోసియేషన్ తమను చర్చలకు పిలవలేదని తెలిపారు. ఆ నేపథ్యంలో ఉమ్మడి సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలను చేపట్టామన్నారు. ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే బడేటి చంటితోపాటు ఏపీఎస్‌ఆర్టీసీ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుకు వినతిపత్రం అందజేయగా, ఈ నెల 16న చాంబర్ ప్రతినిధులతో చర్చలు జరిపారని తెలిపారు. అనంతరం ప్రస్తుతం ఇస్తున్న కూలీని ఏడు శాతం పెంపుదల చేస్తూ ఎమ్మెల్యే సమక్షంలో ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. కాగా, ఈ ఒప్పందాన్ని అమలు చేయని వర్తక వాణిజ్య వ్యాపారస్తులు ఎవరైనా ఉంటే వారి షాపు వద్ద కార్మిక వర్గం ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చినారు. ఈ ఒప్పందానికి సహకరించిన కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే బడేటి చంటి, ఏపీఎస్‌ఆర్టీసీ విజయవాడ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, వర్తక, వాణిజ్య వ్యాపారులకు, చాంబర్ అసోసియేషన్‌కు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఐఎఫ్‌టీయూ ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు ప్రసంగించినారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ. అప్పలరాజు, ఉభయ సంఘాల కార్మికులు జగ్గవరపు రమణ, ముంగము అప్పారావు, సందకం అప్పారావు, దూళ్ల వీరినాయుడు, అన్నవరం, ప్రసాదు, భూపతి, రామ్మూర్తి నాయుడు, జనార్ధన్, విష్ణు, రాంబాబు, పెచ్చేటి శ్రీనివాస్ రావు, ఎస్ సోమేశ్వరరావు, కర్ణం సురేషు, ఎస్ రాంబాబు, జి అప్పారావు తదితరులు హాజరయ్యారు.

కలెక్టర్‌ను కలిసిన మల్లాడి,వనమాడి

విశాలాంధ్ర-యానాం : యానాం(కాకినాడ) : కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మో హన్‌తో బేటీ అయిన పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు(కొండబాబు) యానాం సముద్రం నుండి ఐలాండ్ నెంబర్ మూడు మీదుగా ఓఎన్జిసికి వెళ్లిన పైప్లైన్ లీకైన సంఘటన సంబంధించి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఢిల్లీ ప్రతినిధి మల్లాడి, ఎమ్మెల్యే కొండబాబు, జరిగిన పైప్లైన్ సంఘటనకు సంబంధించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, స్థానిక మత్స్యకారులకు, ప్రజలకురక్షణతో పాటు, పరిహారం అందించాలని కోరిన ఢిల్లీ ప్రతినిధి మల్లాడి, ఎమ్మెల్యే వనమాడి కోరారు.

ఆయుర్వేద కళాశాల ఏర్పాటుకు చర్యలు

- రూ.16.40కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు

ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా కేంద్రం కాకినాడలో ఆయుర్వేద కళా శాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడిం చారు. మంగళవారం ఆయన మాట్లా డుతూ కాకినాడలో మహిళా పాలి టెక్నిక్ కళాశాల ఆవరణలో నిర్మిం చిన 50 పడకల ఆయుష్ ఆసుపత్రికి కొనసాగింపుగా ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గత ఏడాది నవంబర్‌లో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌కు లేఖ రాయగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు పంపిస్తే 'నేషనల్ ఆయుష్ మిషన్' పథకం కింద నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింద న్నారు. దీనిపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్య కుమార్ యాదవ్ ను వ్యక్తిగతంగా కలిసి కాకినాడ లో ఆయుర్వేద కళాశాల నిర్మాణానికి సహకరించాలని విజ్ఞప్తి చేయగా సాను కూలంగా స్పందించి ఇటీవల కేంద్రానికి రూ.16.40 కోట్ల అంచనా వ్యయ ంతో కళాశాల నిర్మా ణానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. త్వరలో కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్‌ను వ్యక్తిగతంగా కలిసి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. త్వరితగతిన స్పందించి కేంద్రానికి ప్రతిపాదనలు పంపిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వైఎస్ జగన్ కలిసిన ముద్రగడ గిరిబాబు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిబాబును తండ్రి పద్మ నాభం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో పార్టీకి సేవలు అందించాలన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గ్రామాల్లో బలోపేతం చేసే విధంగా కష్టపడి పని చేయాలని వైయస్ జగన్ మోహన్ రెడ్డి గిరిబాబుకు సూచించారు. గిరిబాబు మాట్లాడుతూ తన తండ్రి ముద్రగడ పద్మనాభం ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని మా కుటుంబం పట్ల శ్రద్ధ చూపడం పట్ల గిరిబాబు వైయస్ జగన్మోహన్ రెడ్డికు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా సమాచార చట్టం అధ్యక్షులు గౌతు స్వామి పాల్గొన్నారు.

ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: ఎంపీ మహేష్

విశాలాంధ్ర-ఏలూరు : సాధ్యమైనంత వరకూ భక్తులంతా మట్టి గణపతి ప్రతి మలకు ప్రాధాన్యత ఇవ్వాలని, పర్యావర ణాన్ని కాపాడాలని కోరుకుంటూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజ లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలి పారు. ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ఈ వినాయక చవితి ప్రజల జీవితాల్లో మరిన్ని సుఖ:సంతోషాలు తీసుకురావా లని మనఃస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఎంపీ తెలిపారు. ఆ మహాగణపతి ఆశీర్వా దంతో గత ఏడాది నుంచి ఏలూరు పార్లమెంట్ పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసుకో గలిగామని, రాబోవు రోజుల్లో కూడా అన్ని పనులకు కూడా ఎటువంటి విఘ్నాలు లేకుండా ఆ గణపతి చూడాలని కోరుకుంటు న్నానన్నారు. భక్తుల ఇబ్బందులను గమనించి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్తు సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయాన్ని ఎంపీ గుర్తుచేశారు. ఇందుకు చొరవ తీసుకున్న ప్రియతమ యువనేత, ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, సీఎం చంద్రబాబు నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశాన్ని వినాయక మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని, ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, పోలీసు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారి సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.